నవంబర్ - డిసెంబర్, 2018

# సింగరేణీయుల సమాచారం

## '100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా ముందుకు సాగుదాం'




సింగరేణి ఆవిర్భావ దినోత్సవం సెంట్రల్ ఫంక్షన్‌లో ప్రసంగిస్తున్న సంస్థ ఛైర్మన్&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్ ఐ.ఎ.ఎస్.



సింగరేణి పతాకాన్ని ఆవిష్కరించిన సంస్థ ఛైర్మన్ & ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్ ఐ.ఎ.ఎస్.




కొత్తగూడెం హెడ్డాఫీసు నుండి ప్రారంభమైన సింగరేణిరన్ కు నాయకత్వం వహించిన సంస్థ డైరెక్టర్లు శ్రీ ఎస్.శంకర్, శ్రీ ఎస్.చంద్రశేఖర్, శ్రీ బి.భాస్కరరావు, శ్రీ ఎన్.బలరాం

# విశిష్ట కృషికి విశేష గౌరవం : 2018లో సాధించిన ప్రతిష్టాత్మక అవార్డులు

సంస్థ సి&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్ ఐ.ఎ.ఎస్. సారథ్యంలో సింగరేణి సంస్థ గత 5 ఏళ్ల కాలంలో అద్భుతమైన ప్రగతిని సాధిస్తూ ముందుకుపోతోంది. ఈ నేపథ్యంలో సింగరేణి ప్రతిభకు జాతీయ, అంతర్జాతీయ స్థాయి అవార్డులు అనేకం లభించాయి. సి&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్ గారి విశిష్టమైన నాయకత్వ ప్రతిభకు గుర్తింపుగా, సంస్థ సాధిస్తున్న ప్రగతికి ప్రశంసగా పలు ప్రతిష్టాత్మక జాతీయ, అంతర్జాతీయ అవార్డులు లభించాయి. వివిధ విభాగాలలో 2018 సం॥లో లభించిన అవార్డుల వార్తా చిత్రాలను ఈ దిగువన ఇస్తున్నాం.



ఎంటర్‌ప్రైజెస్ ఏషియా సంస్థ ఆధ్వర్యంలో న్యూ ఢిల్లీలో ఏప్రియల్ 13వ తేదీన జరిగిన సభలో కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ సహాయమంత్రి శ్రీ వి.కె.సింగ్ నుండి ప్రతిష్టాత్మక ఆసియా ఫసిఫిక్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్-2018 అవార్డును సంస్థ ఛైర్మన్&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్ స్వీకరించారు. అత్యుత్తమ పనితీరు, ప్రతిభావంత నాయకత్వానికి ఈ అవార్డు లభించింది.



ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎకనమిక్స్ స్టడీస్ వారు అంతర్జాతీయ స్థాయిలో అసాధారణ నాయకత్వ ప్రతిభకు గుర్తింపుగా ఇచ్చే అవుట్ స్టాండింగ్ లీడర్‌షిప్ అవార్డు-2018ను దుబాయ్‌లో జూన్ 29వ తేదీన జరిగిన గ్లోబల్ ఎకనమిక్ సమ్మిట్‌లో యునైటెడ్ రాజవంశీకుల నుండి సింగరేణి సి&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్ ఈ అవార్డును అందుకున్నారు.



సింగరేణి సి.ఎస్.ఆర్. మరియు వైద్య సేవలకు గుర్తింపుగా తెలంగాణా రెడ్‌క్రాస్ సోసైటీ ద్వారా ఉత్తమ సేవా అవార్డు-2018ను ఆగష్టు 10వ తేదీన రాష్ట్ర గవర్నర్ శ్రీ ఇ.ఎస్.ఎల్.నర్సింహం నుండి సంస్థ సి&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్ స్వీకరించారు.




హైద్రాబాద్‌లో జి.ఎస్.టి. దినం జూన్-1వ తేదీన హైద్రాబాద్ జోన్‌లో అత్యధికంగా 2,100 కోట్ల రూపాయల జి.ఎస్.టి. చెల్లించిన సింగరేణికి టాప్ జి.ఎస్.టి. పే ఇ అవార్డు బహూకరణ. సంస్థ తరపున డైరెక్టర్ (ఇ&ఎం) శ్రీ ఎస్.శంకర్ అవార్డును స్వీకరించారు



ఇంటర్నేషనల్ బ్రాండ్ కన్సల్టెన్సీ కార్పోరేషన్ వారు సింగరేణి ఉత్పత్తి, నాణ్యత, రవాణాలలో చూపుతున్న ప్రతిభను గుర్తించి ప్రకటించిన ఏసియాస్ మోస్ట్ ట్రస్టెడ్ కంపెనీ అవార్డు - 2018ను బ్యాంకాక్‌లో కంపెనీ తరపున డైరెక్టర్ పి&పి శ్రీ బి.భాస్కర్‌రావు స్వీకరించారు.




మైనింగ్, జియోలాజికల్ & మెటలర్జికల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా వారు సింగరేణి సాధిస్తున్న అత్యుత్తమ ప్రతిభకు గుర్తింపుగా ప్రకటించిన ఎక్సలెన్స్ ఇన్ పెర్ఫార్మెన్స్ అవార్డు - 2018నీ కంపెనీ తరపున సెప్టెండర్ 7వ తేదీన న్యూ ఢిల్లీలో జి.ఎం. (సి.పి.పి.) శ్రీ వై.రాజేశ్వర్‌రెడ్డి స్వీకరించారు.

నవంబర్ – డిసెంబర్, 2018

# సింగరేణీయుల సమాచారం

## లోపలి పేజీల్లో.....


| | |
|---|---|
| సి&ఎం.డి. గారి సమీక్షా సమావేశం & 45వ త్రైపాక్షిక రక్షణ సమీక్షా సమావేశం | 2 |
| డైరెక్టర్ ఫైనాన్స్‌గా శ్రీ ఎన్.బలరాం, ఇ.డి. కోల్‌మూమెంట్‌గా శ్రీ జె.ఆల్విన్ | 3 |
| కొత్త క్యాడర్ స్కీం, అలవెన్సుల పెంపు, బదిలీల రెగ్యులరైజేషన్ | 4 |
| అన్ని ఏరియాలలో ముమ్మరంగా ఏ.సి. కనెక్షన్ల ఏర్పాటు | 5 |
| వేగవంతంగా కారుణ్య నియామకాలు | 6 |
| కారుణ్య నియామకాలతో సింగరేణిలో యువరక్తం | 7 |
| జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన సింగరేణి రెస్క్యూ జట్లు | 8 |
| 51వ రక్షణ వారోత్సవాల ఓవరాల్ ప్రథమ బహుమతి విజేతలు | 9 |
| స్ఫూర్తిదాయకంగా సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు | 10,11 |
| సింగరేణి ఘనచరిత్ర, ప్రగతి, ఉజ్వల భవిష్యత్తు | 12 |
| రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవతో మారిన సింగరేణి దశ దిశ | 13 |
| కార్మిక సంక్షేమానికి పెద్దపీట | 14 |
| తెలంగాణా రాష్ట్రంలో సింగరేణి అనూహ్య, అత్యద్భుత ప్రగతి | 15 |
| అనుబంధ పరిశ్రమలకు సింగరేణి చేయూత ... అనేక ఆర్డర్ల మంజూరు | 16 |
| యువతకు 44 కోట్ల రూపాయల విలువైన పనుల అప్పగింత | 17 |
| 50 వేల టన్నుల సామర్థ్యంతో ఎస్.ఎం.ఇ. ప్లాంట్ల ఆధునీకరణ | 18 |
| కొత్త యంత్రాలు, సౌకర్యాలు – వార్తా చిత్రాలు | 19 |
| కార్మిక కలం – గళం | 20 |


ముఖచిత్రం : సింగరేణి ఆవిర్భావ దినోత్సవ సెంట్రల్ ఫంక్షన్‌లో ప్రసంగిస్తున్న సంస్థ సి&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్ ఐ.ఎ.ఎస్.
లోపలికవర్ : 2018లో సింగరేణి సాధించిన ముఖ్యమైన అవార్డులు
మూడవ కవర్ : సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల దృశ్య మాలిక
చివరి కవర్ : ప్రగతి పథంలో సింగరేణి – వార్తా చిత్రాలు


ఎడిటర్ – ఇన్ – చీఫ్ : **శ్రీ ఆంటోనిరాజా**, జి.యం. (సి.డి.ఎన్), చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్
కో–ఆర్డినేటింగ్ ఎడిటర్ : **బి.మహేష్**, పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్
ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ : **గణాశంకర్ పూజారి** సీనియర్ కమ్యూనికేషన్ ఆఫీసర్


## ఒక్కమాట....

### కారుణ్యం – ఆనందం

"రాజూ, అరేయ్ రాజు!! ఇటు.. ఇటు చూడు"
రైల్వే స్టేషన్లో ఆ పిలుపు విని వెనక్కి తిరిగి చూశాడు రాజు.
దూరం నుండి పరుగెత్తుకొంటూ వస్తున్న వ్యక్తిని పోల్చుకొన్నాడు రాజు.
"శేఖర్!! అరేయ్! ఏంట్రా సర్‌ప్రైజ్! ఎన్నిరోజులైంది కల్సి?"
"10 ఏళ్లు!! ఎలా ఉన్నావురా రాజు" షేక్‌హ్యాండ్ ఇస్తూ ఆప్యాయంగా అడిగాడు శేఖర్.
"అయామ్ ఓకె రా! మరి నువ్వు? ఏం చేస్తున్నావురా!" అడిగాడు రాజు.
"టి.సి.ఎస్.లో జాబ్ వచ్చిందిరా! 4 ఏళ్లు ముంబాయిలో చేశా, 4 ఏళ్లు మద్రాస్‌లో, రెండేళ్ల క్రితం హైద్రాబాద్ వచ్చా!" ఆనందంతో చెప్పాడు శేఖర్.
"మరి... ఎప్పుడూ ఇటు రాలేదారా? నన్ను కలవనేలేదు?"
"వచ్చా! కానీ ఒక్కరోజు, రెండ్రోజుల కోసం అలా వచ్చి వెళ్లిపోయేవాడ్ని!! మరి నువ్వు ఏం చేస్తున్నావురా?" అడిగాడు శేఖర్.
"నేనా! నేను నా ఇంజనీరింగ్ అయ్యాక మన సింగరేణిలో జాబ్స్ పడ్డాయి కదరా రాత పరీక్షలో మెరిట్‌లో సెలక్ట్ అయ్యా! అడ్రియాల లాంగ్‌వాల్‌లో ఇప్పుడు అండర్ మేనేజర్‌గా చేస్తున్నారా!" సంతోషంతో చెప్పాడు రాజు.
"వావ్! వెరీగుడ్! మీ నాన్న కల నెరవేర్చావు" కౌగిలించుకొని నవ్వుతూ అన్నాడు శేఖర్
"అవున్రా! నాన్న కూడా అదే మైన్‌లోనే! ఒక్కో సారి ఇబ్బంది అవుతుంది. ఆయన జనరల్ మజ్దూరు నేను ఆయన పై అధికారిని! ఒకే షిఫ్టులో పడ్డప్పుడు ఇబ్బందిగా ఉంటోందిరా" నవ్వుతూ అన్నాడు రాజు.
"ఎందుకురా ఇబ్బంది! మీ నాన్న కోరుకున్నది అదేగా! మా అబ్బాయిని నాకన్న ఎక్కువ ఉద్యోగంలో చూడాలనుకొనేవాడు. ఇప్పుడు చూస్తున్నాడు! అంతేగా"
"నువ్వు కూడా బాగా చదివావు. మీ నాన్న కలను నిజం చేస్తున్నావు. కదరా" అన్నాడు రాజు
"అవున్రా! మన క్లాస్‌మేట్స్‌చాలా మందికి మంచి జాబ్స్ వచ్చాయి. కలుస్తూనే ఉంటాం! అవునూ! కిరణ్, శ్రీనుకు కూడా డిపెండెంట్ జాబ్స్ వచ్చాయట కదరా! రమేష్ చెప్పాడు. వాళ్ల నాన్న వాళ్లు అన్‌ఫిట్ అయి ఉద్యోగాలు పెట్టించారని విన్నాను." అన్నాడు శేఖర్.
"అవున్రా! పాపం వాళ్లిద్దరి చదువు అంతంత మాత్రమే. మొన్నటిదాక ఆటోలు నడిపేవాళ్లు మన తెలంగాణా గవర్నమెంటు పుణ్యమా అని కారుణ్య నియామకాల ప్రక్రియ మొదలయ్యాక జాబ్స్ వచ్చాయి." సంతోషంగా చెప్పాడు రాజు.
"కానీ వాళ్ల నాన్న వాళ్లు పని దిగిపోవాల్సి వచ్చినందుకు బాధ పడాలేదా?" అడిగాడు శేఖర్.
"ఇన్నేళ్లు పనిచేసిన గనిని, తమ దోస్తుల్ని వదిలి, పనిలోంచి దిగిపోవడం బాధే!! కానీ ఏం చేస్తారు పాపం! పనిచేయలేని స్థితిలో ఉన్నారు. అనారోగ్యం పట్టి వేధిస్తుంటే గనిలో పనిచేయడం కష్టమే కదా! అంతేకాక బిడ్డలకు ఉద్యోగాలు కల్పించే బంగారంలాంటి అవకాశం కూడా దొరికింది కాబట్టి బాధను దిగమింగుకొని, ఆనందంగా ఒప్పుకొన్నారు." వివరించి చెప్పాడు రాజు. అలాగే ఈ మధ్య కంపెనీలో వచ్చిన 7,500 కొత్త ఉద్యోగాల గురించి వివరించాడు.
"ఏమైనా సింగరేణి చాలా గొప్పదిరా! మన తల్లిదండ్రులకు మంచి వేతనాలు ఇచ్చింది. బోనస్‌లు ఇచ్చింది. మంచి సౌకర్యాలు కల్పించింది. మన పేరేంట్సుకు మంచి జీతాలు ఇవ్వబట్టే కదా మనల్ని ఇంత బాగా చదివించారు! అందుకే కదా మంచి ఉద్యోగాలు పొందగలిగాం! మన వాళ్లు కంపెనీలో పనిచేయకుంటే మనం ఈ రోజు ఈ పొజిషన్‌లో ఉండగలమా!" అన్నాడు శేఖర్
"అవున్రా! సింగరేణి తల్లి చాలాగ్రేట్! బొగ్గు, విద్యుత్తు ద్వారా దేశానికి, రాష్ట్రానికి సేవలందించడమే కాదు. మన లాంటి వారికి మంచి జీవితాలను కూడా ప్రసాదించింది. తల్లి లాంటి మన సంస్థ ఇలాగే కలకాలం వర్ధిల్లాలని కోరుకుందాం." అన్నాడు రాజు.

జై సింగరేణి ! జైజై సింగరేణి !!

ఆంటోనిరాజా
చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్

ప్రచురణ : కమ్యూనికేషన్, ప్రజా సంబంధాల శాఖ, హైదరాబాద్. ఫోన్ : 040 – 23142151, ఎడిటర్ సెల్ : 94911 40128

# రోజుకి 2.15 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరగాలి : సి&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్ దిశానిర్దేశం




ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలిఉన్న కాలంలో ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించి ముందుకుపోవాలనీ, దీనికోసం రోజుకి 2 లక్షల 15 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యంగా గట్టిగా పనిచేయాలని సింగరేణి సి&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్ పిలుపునిచ్చారు. హైద్రాబాద్ సింగరేణి భవన్‌లో శుక్రవారం (జనవరి 4వ తేది) నాడు జరిగిన అన్ని ఏరియాల జనరల్ మేనేజర్ల సమీక్షా సమావేశంలో ఆయన పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. 2019-20 ఆర్థిక సంవత్సరానికి అన్ని గనులకు సంబంధించిన కొత్త యంత్రాలు, స్పేర్లు, వనరులు, కాంట్రాక్టులకు సంబంధించిన పనులు మొత్తం ఇప్పుడే పూర్తి చేయాలనీ, కొత్త ఆర్థిక సంవత్సరం మొదటి నెలకల్లా సర్వం సంసిద్ధమై ఉత్పత్తి లక్ష్యాల సాధనకు పూనుకోవాలన్నారు. రానున్న వర్షాకాలంలో బొగ్గు ఉత్పత్తి, రవాణాలు మందగించకుండా సరైన ప్రణాళికలు ఇప్పటినుండే రూపొందించుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా కొత్త ఓపెన్‌కాస్ట్ గనుల ప్రారంభానికి పూర్తి దృష్టి నిలిపి మరింత వేగవంతంగా సన్నాహాలు పూర్తి చేయలన్నారు. సత్తుపల్లి కిష్టారం ఓ.సి., ఇల్లందు కోయగూడెం ఓ.సి.-3 గని, భూపాలపల్లి కె.టి.కె. ఓ.సి.-3, రామగుండం రీజియన్‌లో ఇందారం ఓ.సి., జి.డి.కె. 5 ఇంక్లైన్ ఓ.సి.లకు సంబంధించి అన్ని పనులు సత్వరమే పూర్తి చేయాలని, వాటిని అనుకొన్న సమయానికే ప్రారంభించాలని కోరారు. బొగ్గు ఉత్పత్తిలో అన్ని గనులు తమ వంతుగా ఉత్పత్తులు సాధిస్తున్నాయనీ, అయితే బొగ్గు రవాణా కూడా సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరం ప్రారంభానికి జె.వి.ఆర్. సి.హెచ్.పి., కె.కె సి.హెచ్.పి., శ్రీరాంపూర్ సి.హెచ్.పిల నిర్మాణం పూర్తి కావాలన్నారు. కొత్తగూడెం - సత్తుపల్లి రైల్వేలైను నిర్మాణం కూడా త్వరతోనే చేపట్టనున్నారనీ, దీనికి కంపెనీ తరపున పూర్తి సహకారం అందించాలని కోరారు. సమావేశంలో డైరెక్టర్ (ఇ&ఎం) శ్రీ ఎస్.శంకర్, డైరెక్టర్ (ఆపరేషన్స్&పా) శ్రీ ఎస్.చంద్రశేఖర్, డైరెక్టర్ (పి&పి) శ్రీ బి.భాస్కరరావు, డైరెక్టర్ (ఫైనాన్స్) శ్రీ ఎన్.బలరాం, ఇ.డి. కోల్ మూమెంట్ శ్రీ జె.ఆల్విన్, అడ్వయిజర్ (మైనింగ్) శ్రీ డి.ఎన్.ప్రసాద్, అడ్వయిజర్ (ఫారెస్ట్రీ) శ్రీ సురేంద్రపాండే, జి.ఎం. (సి.డి.ఎన్.) శ్రీ ఆంథోనిరాజా, జి.ఎం. (మెటీరియల్ ప్రొక్యూర్‌మెంట్) శ్రీ టి.నాగేశ్వర్‌రావు, జి.ఎం. (సి.పి.పి.) శ్రీ వై.రాజేశ్వర్‌రెడ్డి, జి.ఎం. (ఓ.సి. గనులు) శ్రీ వై.జి.కె.మూర్తి, జి.ఎం. (ఎం.ఎస్.) శ్రీ రుష్యేంద్రుడు, జి.ఎం. (ఎన్విరాన్‌మెంట్) శ్రీ కొండయ్య, జి.ఎం. (సివిల్) శ్రీ సుధాకర్‌రావు, జి.ఎం. (సి.ఎం.సి.) జక్కం రమేష్, జి.ఎం. (సి.హెచ్.పి.లు) శ్రీ నాయుడు, అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

# రక్షణకే ప్రథమ ప్రాధాన్యత : సి&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్

## 45వ త్రైపాక్షిక రక్షణ సమీక్షా సమావేశం




బొగ్గు ఉత్పత్తి, రవాణాలో మంచి వృద్ధి రేటుతో పురోగమిస్తున్న సింగరేణిని ప్రమాదరహిత సింగరేణిగా రూపుదిద్దడానికి నూటికి నూరు శాతం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని, రక్షణకు ప్రథమ ప్రాధాన్యతనిస్తున్నామని, దీనికి అందరూ సహకరించాలని సింగరేణి సి&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్ ఐ.ఎ.ఎస్. పిలుపునిచ్చారు. హైద్రాబాద్ సింగరేణి భవన్‌లో డిసెంబర్, 27వ తేదీన సింగరేణి యాజమాన్యం, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల ప్రతినిధులతో నిర్వహించిన 45వ త్రైపాక్షిక రక్షణ సమీక్షా సమావేశంలో ఆయన ప్రసంగించారు. డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (సౌత్ సెంట్రల్ జోన్) శ్రీ విద్యాపతి మాట్లాడుతూ కోలిండియాతో పోలిస్తే సింగరేణిలో మైనింగ్ పరిస్థితులు అంత అనుకూలమైనవి కావని, అయినా ఇక్కడి అధికారులు, కార్మికులు ఎంతో నైపుణ్యంతో రక్షణతో, పనిచేస్తున్నారని, అలాగే రక్షణ పెంపుదలకు మరింతగా యాజమాన్యం చర్యలు తీసుకోగలదని తాను భావిస్తున్నానని పేర్కొన్నారు. గుర్తింపు కార్మిక సంఘం (తెలంగాణా బొగ్గు గని కార్మిక సంఘం) అధ్యక్షులు శ్రీ బి.వెంకట్రావు సమావేశానికి అధ్యక్షత వహించారు. సింగరేణి యాజమాన్యం తరపున సి&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్‌తో పాటు డైరెక్టర్లు శ్రీ ఎస్.శంకర్ (ఇ&ఎం), శ్రీ ఎస్.చంద్రశేఖర్ (ఆపరేషన్స్&పా), శ్రీ బి.భాస్కర్‌రావు (ప్రాజెక్ట్స్&ప్లానింగ్), జి.ఎం. సేఫ్టీ శ్రీ వసంతకుమార్, సి.ఎం.ఓ. డాక్టర్ శ్రీ మంథా శ్రీనివాస్‌తో పాటు అన్ని ఏరియాల జి.ఎం.లు, డి.జి.ఎం.ఎస్. నుండి డైరెక్టర్స్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ శ్రీ ఎం.నర్సయ్య, శ్రీ మాలవ్య, శ్రీ పుట్టరాజు, శ్రీ విజయకుమార్, శ్రీ శ్యామ్‌మిశ్రా, శ్రీ శ్యాంసుందర్ సోని, శ్రీ మహ్మద్ నియాజీ ఇంకా ఇతర డిప్యూటీ డి.జి.ఎం.ఎస్.లు, గుర్తింపు కార్మిక సంఘం నుండి ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం.రాజిరెడ్డి, శ్రీ వీరభద్రయ్య, శ్రీ ఏనుగు రవీందర్, శ్రీ డి.మాంగీలాల్, శ్రీ దేవ వెంకటేశం, శ్రీ పి.సత్యనారాయణ రెడ్డి, శ్రీ సామ శ్రీనివాసరెడ్డి, శ్రీ కాపుకృష్ణ, ప్రతినిధ్య సంఘం (ఎ.ఐ.టి.యు.సి.) నుండి జనరల్ సెక్రటరీ శ్రీ వి.సీతారామయ్య, అధ్యక్షులు శ్రీ వై.గట్టయ్య, అధికారుల సంఘం అధ్యక్షులు శ్రీ జి.కృష్ణప్రసాద్, జనరల్ సెక్రటరీ శ్రీ ఎన్.వి.రాజశేఖర్‌రావు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి జి.ఎం. సేఫ్టీ శ్రీ వసంత్‌కుమార్ స్వాగతం పలకగా, ఎ.జి.ఎం. సేఫ్టీ (కొత్తగూడెం) శ్రీ వెంకటేశ్వర్‌రావు వందనసమర్పణ చేశారు.

# సింగరేణి డైరెక్టర్ ఫైనాన్స్‌గా శ్రీ ఎన్.బలరాం బాధ్యతల స్వీకరణ





సింగరేణి సంస్థ డైరెక్టర్ ఫైనాన్స్‌గా శ్రీ ఎన్.బలరాం వి.ఆర్.ఎస్. డిసెంబర్ 5వ తేదీన అధికార బాధ్యతలు స్వీకరించారు. ముందుగా ఆయన సి&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్ ఐ.ఎ.ఎస్.ను కలిశారు. ఈ సందర్భంగా ప్రస్తుతం డైరెక్టర్ ఫైనాన్స్‌గా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న డైరెక్టర్ ఇ&ఎం. శ్రీ ఎస్.శంకర్, జి.ఎం. సి.డి.ఎన్. శ్రీ ఆంథోనిరాజా, జి.ఎం. ఫైనాన్స్&ఎకౌంట్స్ (ఫండ్స్) శ్రీ నర్సింహమూర్తి ఆయన్ను తదితరులు స్వాగతించారు. అనంతరం ఆయన కొత్తగూడెంలో అధికార బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్లు శ్రీ ఎస్.చంద్రశేఖర్ (ఆపరేషన్స్), శ్రీ బి.భాస్కరరావు (పి&పి), జి.ఎం. ఫైనాన్స్&ఎకౌంట్స్ శ్రీ నర్సింహారెడ్డి, కంపెనీ వ్యవహారాల కార్యదర్శి జి.శ్రీనివాస్ తదితరులు స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన కొత్తగూడెంలోని ప్రధాన ఆసుపత్రిని సందర్శించి సౌకర్యాలను పరిశీలించారు. వర్క్‌షాప్‌ను కూడా సందర్శించి జరుగుతున్న పనులను పరిశీలించారు. మహబూబ్‌నగర్ జిలా బాదపూర్ గ్రామానికి చెందిన శ్రీ ఎన్.బలరాం చిన్నప్పటి నుండి ఎంతో కష్టపడి ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లోనే చదివి రెండు పి.జి. డిగ్రీలతో పాటు, ఐ.ఆర్.ఎస్. పూర్తిచేశారు. మేడ్చల్ కస్టమ్స్ శాఖలో అసిస్టెంట్ కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టిన ఆయన ఆతర్వాత హైద్రాబాద్ ఎయిర్‌పోర్టులో డిప్యూటీ కమీషనర్ కస్టమ్స్‌గా, సర్వీస్‌టాక్స్ & సెంట్రల్ ఎక్సైజ్ విభాగంలోనూ, ముంబాయ్ పోర్టులో డిప్యూటీ కమీషనర్‌గాను పనిచేశారు. తన విశిష్ఠమైన సేవలకు మెరిటోరియస్ సర్వీసెస్ కమాండబుల్ సర్వీసెస్ పత్రాలను ఉన్నత స్థాయి అధికారుల ద్వారా పొంది ప్రశంసలు అందుకున్నారు. సింగరేణి వంటి గొప్ప సంస్థలో పనిచేయడం ఒక గొప్ప అదృష్టంగా భావిస్తున్నానని ఆయన పేర్కొన్నారు.

# ఇ.డి. కోల్‌మూమెంట్‌గా డా॥ జె.ఆల్విన్ బాధ్యతల స్వీకరణ





సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్)గా రైల్వే శాఖలో సీనియర్ డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్‌గా పనిచేస్తున్న డా॥జె.ఆల్విన్ జనవరి 2వ తేదిన హైద్రాబాద్‌లోని సింగరేణి భవన్‌లో అధికార బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా తనను మర్యాదపూర్వకంగా కలిసిన డా॥ఆల్విన్‌కు ఛైర్మన్&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మార్కెటింగ్ & కో-ఆర్డినేషన్ శ్రీ ఆంథోనిరాజా, జి.ఎం. ఫైనాన్స్&ఎకౌంట్స్ శ్రీ సి.హెచ్.వి.నర్సింహమూర్తి, మార్కెటింగ్, కోల్ మూమెంట్ & సేల్స్ విభాగం అధికారులు శ్రీ ఎన్.వి.కె.శ్రీనివాసరావు (ఎ.జి.ఎం.), శ్రీ ఎన్.వి.రాజశేఖర్‌రావు (డి.జి.ఎం.), శ్రీ తాడబోయిన శ్రీనివాసరావు (డి.జి.ఎం.), శ్రీ ఎస్.సంజయ్ (డి.జి.ఎం.), శ్రీ విజయేందర్‌రెడ్డి (డి.జి.ఎం. పర్చేజ్), అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ శ్రీ ఎన్.భాస్కర్, పి.ఆర్.ఓ. శ్రీ బి.మహేష్, డిప్యూటీ మేనేజర్ దుండె వెంకటేశం స్వాగతం పలికారు. ఎం.బి.బి.ఎస్. పూర్తి చేసిన శ్రీ డా॥ జె.ఆల్విన్ 2006వ సం॥లో రైల్వే శాఖలో చేరారు. సౌత్ సెంట్రల్ రైల్వేలో సీనియర్ డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్‌గా విశిష్ట. ప్రశంసాపూర్వక సేవలు అందించారు. సింగరేణి ఇ.డి. కోల్‌మూమెంట్‌గా అధికార బాధ్యతలు స్వీకరించిన ఆయన జి.ఎం. (మార్కెటింగ్) శ్రీ ఆంథోనిరాజాతో కల్సి కొత్తగూడెం, ఇల్లెందు తదితర ఏరియాలలోని సి.హెచ్.పి.లను సందర్శించారు. ఉత్పత్తికి తగిన విధంగా బొగ్గు రవాణా జరపాలని సంబంధిత అధికారులకు సూచించారు. సింగరేణి వంటి గొప్ప సంస్థలో రవాణా విభాగంలో పనిచేయడం ఎంతో ఆనందంగా ఉందని శ్రీ ఆల్విన్ అన్నారు.

# కొత్త క్యాడర్ స్కీం, అలవెన్సుల పెంపు, బదిలీల రెగ్యులరైజేషన్





**సింగరేణి సంస్థ సి&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్ గారి ప్రత్యేక చొరవ, దిశానిర్దేశంతో దశాబ్దాల కాలంగా నలుగుతున్న క్యాడర్ స్కీం అమలు వంటి సమస్యలు కేవలం రెండు నెలల కాలంలోనే పరిష్కారం అవడంతో కార్మిక వర్గం హర్షం ప్రకటిస్తోంది.**

క్యాడర్ స్కీం, అలవెన్సులు, బదిలీల రెగ్యులరైజేషన్ వంటి అంశాలపై గుర్తింపు సంఘంతో 08.05.2018న డైరెక్టర్ (పా) స్థాయిలో, 15.05.2018 తేదీన సి&ఎం.డి. స్థాయిలో జరిగిన స్ట్రక్చర్డ్ కమిటీ మీటింగ్‌లలో చర్చించడం జరిగింది. ఛైర్మన్& మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎన్.శ్రీధర్ ఐ.ఎ.ఎస్. సానుకూల ఆదేశానుసారం, డైరెక్టర్ (పా) సమక్షంలో పలు దఫాలుగా చర్చలు జరిగాయి. గుర్తింపు కార్మిక సంఘమైన తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘంతో ఆగష్టు నెలలో రామగుండం-1 ఏరియాలో క్యాడర్ స్కీం అమలు, 11 రకాల అలవెన్సులను 30 శాతం నుండి 100 శాతం వరకూ భారీగా పెంపుదల, 2017 డిసెంబర్ వరకూ బదిలీ వర్కర్లుగా పనిచేస్తున్న 190-240 మస్టర్లు చేసిన 900 మంది కార్మికులకు జనరల్ మజ్దూర్లుగా రెగ్యులరైజేషన్ వంటి ప్రధాన అంశాలపై అంగీకారం కుదిరింది. కాగా ఈ మూడు అంశాలపై డిసెంబర్ 20వ తేదీన హైదరాబాద్‌లో డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ (సెంట్రల్) డా॥కె.కె.హెచ్.యం.శ్యామ్ సుందర్ సమక్షంలో త్రైపాక్షిక ఒప్పందం జరిగింది. గత దశాబ్ద కాలంలో ఇటువంటి ఒప్పందం ఎన్నడూ జరగలేదని గుర్తింపు సంఘం పేర్కొంది. ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ తరపున శ్రీ ఎస్.చంద్రశేఖర్ డైరెక్టర్ (ఆపరేషన్స్&పా), శ్రీ ఎ.ఆనందరావు జనరల్ మేనేజర్ (పర్సనల్) ఐ.ఆర్.,పి.యం.&ఆర్.సి., శ్రీ టి.సురేష్ బాబు ఏజియం (ఐ.ఇ.), శ్రీమతి కవితానాయుడు డి.జి.యం. (పర్సనల్) మరియు గుర్తింపు కార్మిక సంఘం (తెలంగాణా బొగ్గు గని కార్మిక సంఘం) తరపున అధ్యక్షులు శ్రీ బి.వెంకట్రావు, కార్యదర్శి శ్రీ మిరియాల రాజిరెడ్డి, సెంట్రల్ కమిటీ మెంబర్ శ్రీ దేవ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

**ఇది ఒక చారిత్రక ఒప్పందం - వేలాది మందికి ప్రయోజనం :** “15 సంవత్సరాల తరువాత సింగరేణి యాజమాన్యంతో క్యాడర్ స్కీంపై పెద్దఎత్తున కార్మికులకు ప్రయోజనం కలిగేవిధంగా ఒప్పందం కుదుర్చుకున్నాం. ఇది చారిత్రక ఒప్పందం. 34 క్యాడర్లలో గల వేలాది మంది సూపర్‌వైజర్లకు, ఉద్యోగులకు ప్రయోజనం కలగనుంది. అలాగే 11 రకాల అలవెన్సుల పెంపుదలకు కూడా ఒప్పందం జరిగింది. అంతేకాకుండా 190/240 మస్టర్లు గల బదిలీలను పర్మినెంట్ చేసే ఒప్పందం కూడా కుదుర్చుకున్నాం. ఈ మూడు ఒప్పందాలు వెంటనే అమలులోకి వస్తున్నాయి. గత 15 ఏళ్లలో ఇంత పెద్దఎత్తున ఎప్పుడూ ఏ కార్మిక సంఘం కార్మికులకు ప్రయోజనం కలిగించేలా ఒప్పందం చేసి ఉండలేదు. తెలంగాణా బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవిత చొరవ, సంస్థ ఛైర్మన్&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్ గారి సానుకూల వైఖరి, డైరెక్టర్ శ్రీ చంద్రశేఖర్ గారి సహకారంతో మా గుర్తింపు సంఘం ఈ విజయాన్ని సాధించిందని తెలియజేస్తున్నాను.”

**- శ్రీ బి.వెంకట్రావు, అధ్యక్షులు, తెలంగాణా బొగ్గు గని కార్మిక సంఘం.**





**కేవలం చర్చల ద్వారానే భారీ ఒప్పందం :** “ఎటువంటి సమ్మెలు, ఆందోళనలు వంటివి లేకుండా కేవలం చర్చల ద్వారానే ఇటువంటి భారీ ఒప్పందం చేసుకోవడం సంతోషకరం. 35 క్యాడర్‌లలో టైం బౌండ్, కొత్త స్కీంల ద్వారా అనేక మందికి ప్రమోషన్లు రానున్నాయి. అలాగే అలవెన్సులు కూడా ప్రస్తుత 30 శాతం నుండి 70శాతం, 100శాతం వరకు పెంచడం జరిగింది. ముఖ్యంగా సుమారు 1,200 మంది బదిలీలను రెగ్యులరైజ్ చేయడం జరుగుతుంది. ఈ మూడు ఒప్పందాల వలన కంపెనీకి అదనంగా నెలకు 7.5 కోట్ల రూపాయల అదనపు వ్యయం కానుంది. ఈ ఒప్పందానికి ముందు సంస్థ ఛైర్మన్&ఎం.డి. సూచన మేరకు గుర్తింపు కార్మిక సంఘం ప్రతినిధులు, పర్సనల్ అధికారుల బృందాలను కోల్ ఇండియా (కలకత్తా)కు పంపి అధ్యయనం చేయించడం జరిగింది. పలుమార్లు చర్చించి కార్మికులకు ప్రయోజనం కలిగే ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది. దీనికి సహకరించిన గుర్తింపు కార్మిక సంఘం వారిని అభినందిస్తున్నాను.”

**- శ్రీ ఎస్.చంద్రశేఖర్, డైరెక్టర్ (ఆపరేషన్స్&పా)**

# ఏ.సి.లు పెట్టుకోవడానికి అన్ని ఏరియాల్లో ముమ్మరంగా కనెక్షన్లు



కార్పోరేట్‌లో ఒక కార్మికుని ఇంటిలో ఎ.సి. కనెక్షన్ ప్రారంభిస్తున్న డైరెక్టర్ (ఇ&ఎం) శ్రీ ఎస్.శంకర్



రామగుండం-2లో ఒక కార్మికుని ఇంటిలో ఎ.సి. కనెక్షన్ ప్రారంభిస్తున్న డైరెక్టర్ (ఆపరేషన్స్) శ్రీ ఎస్.చంద్రశేఖర్

రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు గౌ॥ శ్రీ కె.చంద్రశేఖర్ రావుగారి సూచనమేరకు, సంస్థ సి&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్ ఆదేశంపై సింగరేణి వ్యాప్తంగా కార్మికుల గృహాలకు ఏ.సి.లు పెట్టుకోవడానికి అవసరమైన కరెంటు కనెక్షన్లను సింగరేణి విద్యుత్ విభాగం వారు ఏర్పాటు చేస్తున్నారు. దీనిపై కార్మికులు వారి కుటుంబ సభ్యులు హర్షం ప్రకటిస్తున్నారు. ఎప్పటికైనా క్వార్టర్లకు ఏ.సి.లు పెట్టుకోగలమా అని సందేహపడే వాళ్లమని, అయితే రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశంతో తమ కల ఇన్నాళ్లకు నెరవేరిందని కార్మికుల కుటుంబీకులు సంతోషం ప్రకటిస్తున్నారు.

కార్మిక కాలనీల్లో ఏ.సి.లు పెట్టుకోవడానికి అవసరమైన కనెక్షన్లు ఇచ్చేందుకు యాజమాన్యం 60 కోట్ల రూపాయలను కేటాయించింది. సి&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్ ఐ.ఎ.ఎస్. గారి అధ్యక్షతన ఇటీవల జరిగిన బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో నిధుల మంజూరుకు బోర్డు అంగీకారం తెలిపింది. ఆ వెంటనే డైరెక్టర్ ఇ&ఎం విభాగం వారితో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఏ.సి. కనెక్షన్లు ఇచ్చే కార్యక్రమం ముమ్మరంగా చేపట్టాలని ఆదేశించారు. బెల్లంపల్లి నుండి మొదలు మణుగూరు వరకూ కార్మికుల క్వార్టర్లన్నింటికీ ఏ.సి.లకు కనెక్షన్లు ఇచ్చే పని ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. దశల వారీగా కనెక్షన్లు ఇస్తున్నారు. ఇప్పటికే చాలాచోట్ల కనెక్షన్లు ఇవ్వడం పూర్తయింది, కార్మికులు ఏ.సి.లను కూడా పిట్ చేయించుకొంటున్నారు. పలు ఏరియాల్లో ఏ.సి. కనెక్షన్లను డైరెక్టర్ ఇ&ఎం మరియు ఫైనాన్స్ శ్రీ ఎస్.శంకర్, డైరెక్టర్ ఆపరేషన్స్ మరియు పా శ్రీ ఎస్.చంద్రశేఖర్, గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షులు శ్రీ బి.వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి శ్రీ మిర్యాల రాజిరెడ్డి ప్రారంభించి కార్మికులను అభినందించారు.




రామగుండం-1లో ఎ.సి.కనెక్షన్ ప్రారంభిస్తున్న జి.ఎం. శ్రీ వి.విజయపాల్‌రెడ్డి



కొత్తగూడెంలో మా క్వార్టర్స్‌కి ఏ.సి. కనెక్షన్‌లు ఇచ్చినందుకు చాలా సంతోషంగా ఉంది. ఎండాకాలం ఎంతో ఇబ్బంది పడుతుండే వాళ్లం. మా క్వార్టర్స్‌కి ఎ.సి. కనెక్షన్‌లను పెట్టడం అనేది, అసలు మేము ఎప్పుడు ఊహించలేదు. ఇందుకు రాష్ట్ర సి.ఎం. & సింగరేణి సి&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్ గారికి మా కృతజ్ఞతలు.

– శ్రీమతి కె.శిరీషలక్ష్మి, W/o శ్రీనివాసరావు, ఎకౌంటెంట్, కొత్తగూడెం ఏరియా



సి.ఎం. శ్రీ కె.సి.ఆర్. గారు ఇచ్చిన హామీ ప్రకారం సింగరేణిలో క్వార్టర్లకి ఇంత తొందరగా కనెక్షన్లు ఇచ్చి ప్రారంభించడం అనేది చాలా గొప్ప విషయం. మేము రిటైరు అయ్యేలోపు మా క్వార్టర్స్‌లో ఏ.సి. పెట్టుకొంటామని అనుకోలేదు. ఇప్పుడు చాలా సంతోషంగా ఉంది. సి.ఎం. గారికి, సి&ఎం.డి. గారికి ప్రత్యేక ధన్యవాదాలు.

– శ్రీమతి రుక్మిణి, W/o భీముడు, జి.కె.ఓ.సి.పి., కొత్తగూడెం ఏరియా



నా భర్త ఇరికి సురంజన్ ఆర్.జి.-1 ఓ.సి.-2లో పనిచేస్తున్నారు. కార్మికుల కష్టాన్ని దృష్టిలో పెట్టుకొని సి.ఎం. కె.సి.ఆర్. గారు కార్మికుల గృహాలకు ఏ.సి. కనెక్షన్లు ఇవ్వాలని చెప్పారు. మన సి&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్ గారు వెంటనే స్పందిస్తూ మా క్వార్టర్స్‌కి అన్నింటికి ఏ.సి. పెట్టుకోవడానికి ఆదేశించారు. ఆర్.జి.-1 ఏరియాలో కార్మికుల గృహాలకు ఏ.సి. కనెక్షన్లు వెంటనే ఇప్పించిన జి.ఎం. శ్రీ విజయపాల్‌రెడ్డి గారికి ప్రత్యేక ధన్యావాదాలు.

– సుష్మ స్వరూప, W/o ఇరికె సురంజన్, ఇ.పి. ఆపరేటర్, మేడిపల్లి ఓ.సి.



సి&ఎం.డి. గారి ఆదేశంపై అన్ని ఏరియాలలో క్వార్టర్లకు ఏ.సి. కనెక్షన్లు ఇవ్వడానికి ప్రణాళిక సిద్ధం చేయడం జరిగింది. ఇప్పటికి చాలా కనెక్షన్లు పూర్తయ్యాయి. ఈ ఏడాదికి నిర్దేశించుకున్న 12,782 కనెక్షన్లను త్వరలో పూర్తి చేయనున్నాం. రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్ణయంపై సి&ఎం.డి. గారి ఆదేశంతో కల్పిస్తున్న ఈ మంచి సౌకర్యాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాను.

– శ్రీ ఎస్.శంకర్, డైరెక్టర్ (ఇ&ఎం)

# కారుణ్య నియామకాలు వేగవంతం - ఇప్పటికే 28 మెడికల్ బోర్డుల నిర్వహణ





**సింగరేణిలో కారుణ్య నియామకాల ప్రక్రియ వేగవంతంగా సాగుతోంది. 2019 జనవరి 12వ తేదీ నాటికి మొత్తం 28 మెడికల్ బోర్డులు నిర్వహించగా వివిధ అనారోగ్య కారణాల రీత్యా 3,700 మంది ఉద్యోగం చేయడానికి అనర్హులుగా మెడికల్ బోర్డులు నిర్ధాంచాయి. వీరికి సంబంధించిన వారసులు వారసత్వ ఉద్యోగం కోసం ధరఖాస్తు చేసుకోని ఉద్యోగంలో చేరుతున్నారు. దీంతో సింగరేణిలో యువ కార్మికుల సంఖ్య పెరుగుతోంది.**

ఇప్పటికే అనేక మంది వారసులు ధరఖాస్తు చేసుకొని, వైద్య పరీక్షలు జరుపుకొని వి.టి.సి. ట్రైనింగు కూడా పూర్తయి ఉద్యోగాల్లో చేరిపోయారు. ఇటువంటి మంచి అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు గౌ॥ శ్రీ కె.చంద్రశేఖర్ రావు గారికి సి&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్ ధన్యవాదాలు తెలిపారు. ఇటీవల శ్రీరాంపూర్‌లో జరిగిన కార్యక్రమంలో డైరెక్టర్ ఆపరేషన్స్&పా శ్రీ ఎస్.చంద్రశేఖర్, గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షులు శ్రీ బి.వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, జి.ఎం. ఎస్.డి.ఎం.సుభానీ కారుణ్య నియామక పత్రాలను వారసులకు అందజేశారు. అలాగే బెల్లంపల్లి ఏరియాలో డైరెక్టర్ (పి&పి) శ్రీ బి.భాస్కర్‌రావు పలువురు వారసులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జి.ఎం. శ్రీ కె.రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు. సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాలలో మెడికల్ అన్‌ఫిట్ అయిన కార్మికుల స్థానంలో వారు తాము సూచించిన వారసులకు యాజమాన్యం ఉద్యోగ నియామక పత్రాలు అందిస్తోంది. కాగా కొంతమంది అన్‌ఫిట్ కార్మికులు వారసులను నిర్ణయించడంలో జాప్యం చేస్తున్నారని తెలుస్తోంది. దీనిపై సంబంధిత అధికారులు అన్‌ఫిట్ కార్మికులకు కౌన్సిలింగ్ నిర్వహిస్తూ సత్వరమే వారసుల పేరుతో ఉద్యోగానికి ధరఖాస్తులు చేసుకోవాల్సిందిగా సూచిస్తున్నారు. కొత్తగా నియుక్తులైన వారసులు సింగరేణిలో ఉద్యోగం దొరకడం అదృష్టంగా భావిస్తున్నామని, బాగా పనిచేసి కంపెనీకి, కుటుంబానికి మంచిపేరు తెస్తామని అంటున్నారు. శిక్షణ కాలంలో అధికారులు, సీనియర్ కార్మికులు ఎంతో ఆదరణతో చూస్తున్నారని వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



శ్రీరాంపూర్ ఏరియాలో ఒకేసారిగా ఉద్యోగనియామక పత్రాలు అందుకున్న 90 మంది వారసులు

# కారుణ్య నియమాకాలతో సింగరేణిలో యువ రక్తం


శిక్షణ పూర్తి చేసుకొని తొలి సారిగా గనిలోకి వెళ్తున్న యువ కార్మికులు



ఎం.వి.టి.సి. శిక్షణలో భాగంగా గనిలోకి దిగుతున్న యువ కార్మికులు

మా నాన్న పేరు రాంచందర్. భూపాలపల్లి-1 ఇంక్లైన్ నుండి మెడికల్ ఇన్‌వాలిడేట్ అవ్వడం వలన నాకు కారుణ్య నియామకం ద్వారా ఈ ఉద్యోగము వచ్చింది. సింగరేణి ఉద్యోగం అంటే కష్టం అని చెప్పారు. ఇప్పుడు ఉన్న టెక్నాలజీతో ఉత్పత్తి చాలా సులభం అయ్యింది. ప్రొడక్షన్ కూడా చాలా బాగా వస్తుంది. కొత్త టెక్నాలజీ గల గనిలో నాకు ఈ ఉద్యోగం చేసే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు. ఎం.బి.ఎ. చదివి నిరుద్యోగిగా ఉన్న నాకు సింగరేణిలో ఉద్యోగం దొరకడం నా అదృష్టంగా భావిస్తున్నాను.


మహేష్,
భూపాలపల్లి

మా మామగారి పేరు పెండ్యాల రాయమల్లు. ఆయన మెడికల్ ఇన్‌వాలిడేట్ అవడంవలన కారుణ్యనియామకాల ద్వారా నాకుఈ ఉద్యోగము వచ్చింది. సింగరేణిలో ఉద్యోగం దొరకడం ఒక గొప్ప వరం. ఎటువంటి పైరవీలు లేకుండా ఉద్యోగం పొందాను. సి.ఎం. గారికి, సి&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్ గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. పనిలో ఎటువంటి ఇబ్బంది లేదు. సీనియర్ ఉద్యోగులు మాకు చాలా మంచిగా పనిని నేర్పిస్తున్నారు.


గణా సంపత్,
రామగుండం

నా పేరు దేవేందర్. మా నాన్న భూపాలపల్లి 1 ఇంక్లైన్‌లో పనిచేసి మెడికల్ అన్‌ఫిట్ అవ్వడం వలన కారుణ్య నియామకం ద్వారా నేను ఈ ఉద్యోగము పొందాను. ఈ పథకం ద్వారా ఉద్యోగం కల్పించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కె.చంద్రశేఖర్ రావు గారికి, మన సి&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్ గారికి మరియు అధికారులకు పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.


దేవేందర్,
భూపాలపల్లి ఏరియా

మా నాన్న జూలై నెలలో అన్‌ఫిట్ అయినారు. కారుణ్య నియామకం ద్వారా నిరుద్యోగినైన నాకు ఉద్యోగం దొరికింది. మా కుటుంబం అంతా చాలా సంతోషంగా ఉంది. మా నాన్న పనిచేయలేక అన్‌ఫిట్‌అయి ఈ ఉద్యోగం నాకు ఇప్పించాడు. బాగా పనిచేసి మా నాన్నకి, కంపెనీకి మంచి పేరు తెస్తాను. ఉద్యోగం ఇప్పించిన ప్రభుత్వానికి నా నమస్కారాలు.


క్రాంతి కుమార్,
బెల్లంపల్లి ఏరియా

మా నాన్న పేరు మహ్మద్ అజీద్ అహ్మద్. అనారోగ్యంతో మెడికల్ బోర్డుకు అప్లైచేసి అన్‌ఫిట్ అయ్యారు. దీంతో నాకు ఈ కారుణ్య నియామక ఉద్యోగం వచ్చింది. ఇది ఒక గొప్ప అవకాశం, వరం. నిరుద్యోగులైన మా లాంటి వారికి ఉద్యోగం కల్పించిన ముఖ్యమంత్రి శ్రీ కె.చంద్రశేఖర్‌రావు గారు, మన సి&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్ గారికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.


మహ్మద్ హుస్సేన్,
శ్రీరాంపూర్ ఏరియా

మా నాన్న పేరు లక్ష్మీనారాయణ. శ్రీరాంపూర్ ఏరియాలో పనిచేస్తూ ఆరోగ్యం బాగులేక బోర్డుకు పెట్టుకున్నాడు. ఎవరికి ఒక్కపైసా పెట్టకుండా, రికమండేషన్ లేకుండానే మెడికల్ ఇన్‌వాలిడేట్ అయ్యి నాకు ఉద్యోగం పెట్టించాడు. ధరఖాస్తు పెట్టుకున్న వారిలో ఎక్కువ మందికి కారుణ్య నియామకం ఇస్తున్నారు. కంపెనీకి ధన్యవాదాలు.


దినేష్,
శ్రీరాంపూర్ ఏరియా

మా నాన్న పేరు గాజుల భూమయ్య. ఆర్.కె. న్యూటెక్ ట్రామర్‌గా పనిచేశారు. కారుణ్య నియామకాల ద్వారా నాకు ఉద్యోగం రావడం చాలా సంతోషంగా ఉంది. ఉద్యోగం వస్తుందో రాదో అని చాలా టెన్షన్ ఫీలయ్యాను. కానీ ఎటువంటి పైరవీ లేకుండా న్యాయంగా నాకు కారుణ్య నియామకం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి, సింగరేణి ఛైర్మన్ గారికి కృతజ్ఞతలు.


గాజుల సంపత్,
శ్రీరాంపూర్ ఏరియా

కారుణ్య నియామకాలను అవినీతి రహితంగా, పకడ్బందీగా అమలు జరుపుతున్న డైనమిక్ యంగ్ లీడర్ మన సి&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్ గారికి మేము ఎప్పటికీ ఋణపడి ఉంటాం. ఇది సింగరేణి వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి, నూతన రక్తాన్ని ఎక్కించడానికి ఉపయోగపడుతుంది. మంచి అవకాశం ఇచ్చిన సింగరేణి కోసం పూర్తి అంకితభావంతో పనిచేస్తాం.


మైదం రమేష్,
బెల్లంపల్లి ఏరియా

# జాతీయ స్థాయిలో ప్రతిభచాటిన సింగరేణి రెస్క్యూ జట్లు





అనేక బహుమతులు సాధించిన సింగరేణి 'ఎ' మరియు 'బి' జట్లు

ప్రమాదాల సమయంలో రెస్క్యూ, రికవరీకి సంబంధించి ఎంతో సాహసోపేతంగా సేవలందిస్తూ ప్రశంసలందుకుంటున్న సింగరేణి రెస్క్యూ జట్లు ఇటీవల జాతీయ స్థాయిలో నిర్వహించిన పోటీల్లో అనేక బహుమతులు కైవసం చేసుకొని సింగరేణికి మంచిపేరు తెచ్చాయి. పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో ఈస్టన్ కోల్ ఫీల్డ్స్ ఆధ్వర్యంలో సీతారాంపూర్‌లో 2018 డిసెంబర్ 11 నుండి 13 వరకు జరిగిన 49వ జాతీయ స్థాయి రెస్క్యూ పోటీల్లో సింగరేణి జట్లు పలు విభాగాల్లో ప్రతిభచాటి బహుమతులను అందుకొన్నాయి. జాతీయ స్థాయిలో కోలిండియా సబ్సిడరీ కంపెనీలకు చెందిన 17 జట్లతోపాటు సింగరేణి తరపున రెండు (ఎ&బి) జట్లు పాల్గొన్నాయి.

సింగరేణి 'బి' జట్టు తన అద్భుత ప్రతిభతో ఓవరాల్ ద్వితీయ బహుమతిని, స్టాట్యుటరీ ప్రాక్టికల్స్ విభాగంలో అత్యుత్తమ బహుమతి, ఫస్ట్‌ఎయిడ్ ప్రాక్టికల్స్ మరో అత్యుత్తమ బహుమతితో పాటు, రెస్క్యూ రికవరీ విభాగంలో 3వ బహుమతి సాధించింది. టీమ్ 'ఎ' జట్టు ఓవరాల్ 4వ స్థానం, స్టాట్యుటరీ ప్రాక్టికల్స్‌లో ద్వితీయ బహుమతి, ఫస్ట్‌ఎయిడ్ ప్రాక్టికల్స్‌లో ద్వితీయ బహుమతితో పాటు రెస్క్యూ రికవరిలో 5వ స్థానంలో బహుమతులు పొందింది. మొత్తం మీద రెండు జట్లు కలిపి రెండు ప్రథమ, 3 ద్వితీయ, ఒక తృతీయ స్థాయి బహుమతితో పాటు మరో రెండు బహుమతులను పొందాయి.

జి.ఎం. రెస్క్యూ శ్రీ జి.వెంకటేశ్వర్‌రెడ్డి సారథ్యంలో, సూపరింటిండెంట్ శ్రీ సలీం ఆధ్వర్యంలో సింగరేణి 'ఎ&బి' జట్లు జాతీయ స్థాయిలో బహుమతులు సాధించడంపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది.

### గత కొన్నేళ్లుగా అనేక బహుమతులు

గత కొన్ని సంవత్సరాలుగా సింగరేణి రెస్క్యూ జట్లు జాతీయ స్థాయిలో ఇదే స్థాయిలో అత్యుత్తమ బహుమతులు సాధిస్తూ వస్తున్నాయి. 1994-95లో ఎస్.సి.ఇ.ఎల్.లో జరిగిన పోటీల నుండి మొదలు ఇప్పటి వరకు ప్రతీ ఏడాది రెస్క్యూ పోటీల్లో పాల్గొంటూ వస్తున్నాయి. ఇప్పటికే 5 సార్లు జాతీయ స్థాయిలో ఓవరాల్ ప్రథమ స్థానంలో నిలిచి బహుమతులు అందుకొన్నాయి.. 2002-03, 2003-04, 2005-06, 2006-07, 2007-08, 2013-14లలో ఓవరాల్ ప్రథమ స్థానం సాధించాయి. మరో 9 సార్లు ద్వితీయ స్థానం సాధించాయి. అంతర్జాతీయ స్థాయిలో వివిధ దేశాలలో జరిగిన పోటీల్లో పాల్గొంటూ పలుబహుమతులను కూడా సాధించాయి. 2006లో జరిగిన అంతర్జాతీయ రెస్క్యూ పోటీల్లో ఫస్ట్ ఎయిడ్‌లో ఓవరాల్ ద్వితీయ బహుమతి, 2010లో ఆస్ట్రేలియాలో జరిగిన పోటీలో ఫస్ట్ ఎయిడ్ (టీమ్ మేనేజ్‌మెంట్)లో ఓవరాల్ ప్రథమ బహుమతి సాధించాయి. అలాగే పలు సేవా కార్యక్రమాల్లో కూడా రెస్క్యూ సిబ్బంది పాల్గొంటున్నారు.

## సేవా మరియు సహాయ కార్యక్రమాలలో సింగరేణి రెస్క్యూ సిబ్బంది

సింగరేణి రెస్క్యూ సిబ్బంది ప్రమాద సమయాలలో ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించడమే కాక రక్తదానం వంటి సేవా కార్యక్రమాలలో కూడా పాల్గొంటున్నారు. మందమర్రి రెస్క్యూ స్టేషన్ సిబ్బంది గత కొన్నేళ్లుగా మంచిర్యాల రెడ్‌క్రాస్ సొసైటి ఆధ్వర్యంలో థలసేమియా వ్యాధి గ్రస్తుల కోసం నిర్వహించే రక్తదాన శిబిరాలలో పాల్గొంటున్నారు.ఇటీవల కేరళ రాష్ట్రంలోని వరదపీడిత ఎర్నాకులం జిల్లాలోని ఒక గ్రామంలో మన రెస్క్యూ సిబ్బంది సేవలందించడం జరిగింది. సంస్థ సి&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్‌గారి ఆదేశంపై శ్రీ బైద్య సారథ్యంలో 16 మందితో కూడిన రెస్క్యూ బృందం, డాక్టర్ రాజేశ్వర్ సారథ్యంలో మరో ఇద్దరు డాక్టర్లు, సిబ్బంది. ఐ.సి.యు. అంబులెన్సు గల మరో బృందం ఇక్కడ సేవలందించింది. రాష్ట్రంలో పలు ప్రమాదాల సమయంలో మన రెస్క్యూ సిబ్బంది తమ సేవలు అందించి అభినందనలు అందుకున్నారు.





# 51వ వార్షిక రక్షణ వారోత్సవాల ఓవరాల్ ప్రథమ బహుమతి విజేతలైన గనులు

శ్రీరాంపూర్‌లో డిసెంబర్ 19వ తేదీన జరిగిన బహుమతి ప్రధానోత్సవ వేడుకలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న డిప్యూటి డిజిఎంఎస్ శ్రీ విద్యాపతి, సంస్థ డైరెక్టర్లు శ్రీ ఎస్.శంకర్ (ఇ&ఎం), శ్రీ ఎస్.చంద్రశేఖర్ (ఆపరేషన్స్&పా), శ్రీ బి.భాస్కరరావు (పి&పి), శ్రీ ఎన్.బలరాం (ఫైనాన్స్)ల నుండి బహుమతులు అందుకుంటున్న ఏరియా జి.ఎం.లు, గని అధికారులు, కార్మికులు.



గ్రూప్-1 యు.జి. గనుల్లో ఓవరాల్ ప్రథమ బహుమతి విజేత

ఆడ్రియాల ప్రాజెక్ట్‌కి బహుమతి అందజేస్తున్న సంస్థ డైరెక్టర్లు



గ్రూప్-1 ఓ.సి. గనుల్లో ఓవరాల్ ప్రథమ బహుమతి విజేత

ఆర్.జి. ఓ.సి.-1 (ఆర్-3 ఏరియా)కు బహుమతి అందజేస్తున్న డివై.డిజియంఎస్ శ్రీ విద్యాపతి



గ్రూప్-2 యు.జి. గనుల్లో ఓవరాల్ ప్రథమ బహుమతి విజేత

కె.టి.కె.-1 (భూపాలపల్లి)కి బహుమతి అందజేస్తున్న సంస్థ డైరెక్టర్ (ఇ&ఎం) శ్రీ ఎస్.శంకర్



గ్రూప్-2 ఓ.సి. గనుల్లో ఓవరాల్ ప్రథమ బహుమతి విజేత

జె.వి.ఆర్. ఓ.సి. (కొత్తగూడెం)కి బహుమతి అందజేస్తున్న డివై.డిజియంఎస్ శ్రీ విద్యాపతి


గ్రూప్-3 యు.జి. గనుల్లో ఓవరాల్ ప్రథమ బహుమతి విజేత

ఆర్.కె.-5 (శ్రీరాంపూర్)కి బహుమతి అందజేస్తున్న సంస్థ డైరెక్టర్లు



గ్రూప్-3 ఓ.సి. గనుల్లో ఓవరాల్ ప్రథమ బహుమతి విజేత

దోర్లీ ఓ.సి.-1 (బెల్లంపల్లి)కి బహుమతి అందజేస్తున్న డివై.డిజియంఎస్ శ్రీ విద్యాపతి



గ్రూప్-4 యు.జి. గనుల్లో ఓవరాల్ ప్రథమ బహుమతి విజేత

కె.కె.-5 (మందమర్రి)కి బహుమతి అందజేస్తున్న సంస్థ డైరెక్టర్లు



గ్రూప్-5 యు.జి. గనుల్లో ఓవరాల్ ప్రథమ బహుమతి విజేత

ఎస్.ఆర్.పి.-1 (శ్రీరాంపూర్)కి బహుమతి అందజేస్తున్న సంస్థ డైరెక్టర్లు

# రాష్ట్ర, దేశసేవలో మన వంతు బాధ్యతను



ఉత్తమ గనులకు అవార్డు బహుకరిస్తున్న సి&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్

సింగరేణి సంస్థకు ఉజ్వల భవిష్యత్తు ఉందని, ప్రస్తుత గనులతో పాటు త్వరలోనే ఒరిస్సా, ఛత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో కొత్త బ్లాకులను చేపట్టి మరో 5 ఏళ్లలో 100 మిలియన్ టన్నుల లక్ష్యాన్ని చేరుకోవడానికి ప్రయత్నిస్తున్నామని మన సి&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్ ఐ.ఎ.ఎస్. ఆశాభావం వ్యక్తం చేశారు. కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జరిగిన సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల సెంట్రల్ ఫంక్షన్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సింగరేణి పతాకాన్ని ఆవిష్కరించి వివిధ విభాగాల స్టాల్సును ప్రారంభించారు. సాయంత్రం జరిగిన సభా కార్యక్రమంలో తమ సందేశామిచ్చారు. అత్యుతమ ప్రతిభ చూపిన వివిధ విభాగాల వారికి బహుమతులు అందజేశారు. ఆయనతో పాటు సంస్థ డైరెక్టర్లు శ్రీ ఎస్.శంకర్ (ఇ&ఎం), శ్రీ ఎస్.చంద్రశేఖర్ (ఆపరేషన్స్&పా), శ్రీ బి.భాస్కరరావు (పి&పి), శ్రీ ఎన్.బలరాం (ఫైనాన్స్) ఇంకా గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షులు శ్రీ బి.వెంకట్రావ్, అధికారుల సంఘం నాయకులు శ్రీ జి.కృష్ణప్రసాద్‌లు అతిథులుగా పాల్గొన్నారు. జనరల్


సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో


కొత్తగూడెంలో


రామగుండం - 2 లో


శ్రీరాంపూర్‌లో


మందమర్రిలో


భూపాలపల్లిలో

# సమర్ధంగా నిర్వహిద్దాం : సి&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్

మేనేజర్ పర్సనల్ (ఇఇ సెల్ మరియు వెల్ఫేర్& సి.ఎస్.ఆర్.) శ్రీ కె.బసవయ్య సారథ్యంలో భారీగా ఏర్పాట్లు చేశారు. అదేరోజు ఉదయం హెడ్డాఫీసు నుండి మొదలైన సింగరేణి రన్‌ను డైరెక్టర్లు ప్రారంభించారు. దీనిలో వివిధ విభాగాల ఉన్నతాధికారులు, ఉద్యోగులు, కార్మికులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. సింగరేణి వ్యాప్తంగా సింగరేణి దినోత్సవ వేడుకలను ధూం ధాంగా నిర్వహించారు. అన్ని ఏరియాలలో ఏరియా జనరల్ మేనేజర్లు జి.ఎం. కార్యాలయాలల్లోనూ, ప్రధాన వేడుకల ప్రాంగణాల్లోనూ సింగరేణి పతాకాలను ఆవిష్కరించారు. పలుచోట్ల భారీ ప్రదర్శనలు నిర్వహించారు. అన్ని ఏరియాలలో భారీ ఎత్తున ఏర్పాటు చేసిన స్టాల్సును ఏరియా జి.ఎం.లు ప్రారంభించారు. ఉత్తమ ఉద్యోగులు, మహిళలు, ఉత్తమ పర్యావరణహిత గృహాలకు బహుమతులను అందజేశారు. సాయంత్రం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కొత్తగూడెంలో జరిగిన సెంట్రల్ ఫంక్షన్‌తో పాటు అన్ని ఏరియాలలో జరిగిన వేడుకల దృశ్య మాలిక.



సింగరేణ్ బెలూన్‌ను ఎగురవేస్తున్న సి&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్



మణుగూరులో



బెల్లంపల్లిలో



రామగుండం - 1 లో



ఇల్లందులో



రామగుండం-3 & ఆడ్రియాలలో



హైద్రాబాద్ సింగరేణి భవన్‌లో

# సింగరేణి ఘన చరిత్ర - ప్రగతి, ఉజ్వల భవిష్యత్తు


ఇల్లెందులోని స్టట్‌పిట్ గని - 1928


సింగరేణి మొదటి కార్పోరేట్ కార్యాలయం (ఇల్లెందు, 1928)

129 సంవత్సరాల సుదీర్ఘ చరిత్రగలిగిన ప్రభుత్వరంగ సంస్థ - సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్! దక్షిణ భారతదేశంలో థర్మల్ విద్యుత్ కేంద్రాలకు ప్రధాన బొగ్గు ఇంధన వనరుగా, ఈ ప్రాంతంలోని స్టీలు, సిమెంటు, సిరమిక్, ఎరువులు, మందులు వంటి 2,000కు పైగా పరిశ్రమలకు బొగ్గు సరఫరాదారుగా విశేషమైన సేవలందిస్తూ, రాష్ట్ర ప్రగతిలో, దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తోంది - ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్!! గతంలో కేవలం బొగ్గు ఉత్పత్తి సంస్థగానే ఉన్న సింగరేణి, మంచిర్యాల జిల్లా జైపూర్ వద్ద స్వంతగా థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని నిర్మించి దాని ద్వారా 1200 మెగావాట్ల విద్యుత్తును కూడా ఉత్పత్తి చేస్తూ దేశంలోని బొగ్గు కంపెనీలకు ఆదర్శప్రాయంగా నిలుస్తోంది. సింగరేణి దినోత్సవం సందర్భంగా సంస్థ పుట్టుక, విస్తరణ, ప్రగతి, భవిష్యత్తు గురించి ఈ ప్రత్యేక వ్యాసం.

## ఆవిర్భావం – విస్తరణ :

సింగరేణి కాలరీస్ కంపెనీకి 13 దశాబ్దాల మహోన్నత చరిత్ర ఉంది. ఒక కథనం ప్రకారం భద్రాచల రామున్ని సందర్శించడానికి వెళ్తున్న భక్తులు మార్గ మధ్యంలో వంట కోసం పొయ్యి రాళ్లను ఏర్పాటు చేసుకొగా అవి మండటంతో తొలి సారిగా బొగ్గు ఖనిజం ఉనికి వెలుగులోకి వచ్చింది. ఈ విషయం తెలుసుకున్న నాటి బ్రిటిష్ ప్రభుత్వ జియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాకు చెందిన డాక్టర్ విలియంకింగ్ అనే జియాలజిస్ట్ ఇల్లెందు ప్రాంతంలో పరిశోధనలు జరిపి 1871వ సం॥లో ఈ ప్రాంతంలో బొగ్గు నిల్వలు ఉన్నట్లు కనుగొన్నారు. నాటి బ్రిటిష్ పాలకుల ఆధ్వర్యంలో 1886లో హైద్రాబాద్ దక్కన్ కంపెనీ అనే సంస్థ ఇక్కడి బొగ్గు తవ్వకాలకు లండన్‌లో హక్కులు పొందింది. 1889వ సం॥లో ఇల్లెందుకు సమీపంలోని సింగరేణి వద్ద తొలి బొగ్గు గనిని తవ్వి బొగ్గు ఉత్పత్తిని ప్రారంభించింది. అప్పటి నుండి 1920 వరకూ హైద్రాబాద్ దక్కన్ కంపెనీ పేరుతోనే సింగరేణి ప్రాంతంలో బొగ్గు తవ్వకాలు జరిగాయి.

ఆ తర్వాత 1920వ సంవత్సరం డిసెంబర్ 23వ తేదీన హైద్రాబాద్ దక్కన్ కంపెనీ పేరును "ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్"గా మార్చడం జరిగింది. సింగరేణి కాలరీస్ కంపెనీగా నామకరణం చేసుకొన్న ఈ రోజు (డిసెంబర్ 23)ను గుర్తు చేసుకొంటూ, "సింగరేణి ఆవిర్భావ దినోత్సవాలను" సింగరేణి వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నారు. 1945 సం॥లో నాటి హైద్రాబాద్ రాష్ట్ర నిజాం సింగరేణి షేర్లను కొనుగోలు చేసి సంస్థ యాజమాన్యాన్ని స్వీకరించారు. ఈ విధంగా దేశంలో తొలి ప్రభుత్వ రంగ సంస్థగా సింగరేణి గుర్తింపు పొందింది. దేశ స్వాతంత్ర్యానంతరం 1950వ సం॥లో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ రాష్ట్ర ప్రభుత్వ యాజమాన్యం కిందికి వచ్చింది. 1960వ సం॥లో కేంద్ర ప్రభుత్వం కూడా భాగస్వామిగా మారగా, నాటి నుండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి సంస్థగా 49:51 షేర్ల భాగస్వామ్యంతో కొనసాగుతోంది సింగరేణి.

గోదావరీ, ప్రాణహిత లోయలో ప్రకృతి ప్రసాదించిన బొగ్గు నిల్వలను దేశ అవసరాలకోసం తవ్వి తీయడానికి గోదావరి నదివెంట వివిధ ప్రాంతాలలో బొగ్గు తవ్వకాలను చేపట్టింది కంపెనీ. తొలుత 1889లో ఇల్లెందు ఏరియాలో బొగ్గు తవ్వకాలు జరిపిన కంపెనీ, 39 సంవత్సరాల తర్వాత 1928లో బెల్లంపల్లిలో బొగ్గు గనులను ప్రారంభించింది. మరో 9 సంవత్సరాల తర్వాత అనగా 1937లో కొత్తగూడెంలో బొగ్గు గనులను తెరిచింది. ఈ మూడు ఏరియాలు దేశానికి స్వాతంత్ర్యం రాకముందే ప్రారంభమయ్యాయి. స్వాతంత్ర్యం తర్వాత 1961లో మందమర్రి, రామగుండంలోనూ బొగ్గు గనులను ప్రారంభించింది. ఆ తర్వాత 14 సంవత్సరాలకు అనగా 1975లో శ్రీరాంపూర్, మణుగూరు ఏరియాలో బొగ్గు గనులకు శ్రీకారం చుట్టింది. కాగా 1991లో భూపాలపల్లి ఏరియాలో బొగ్గు గనులను ప్రారంభించుకొంది కంపెనీ. ప్రస్తుతం గల 11 ఏరియాలలో వివిధ రకాల ఆధునిక టెక్నాలజీలతో బొగ్గును ఉత్పత్తి చేస్తోంది.

## ఆధునిక టెక్నాలజీతో సిరులు కురిపిస్తున్న సింగరేణి గనులు

సింగరేణిలో 2017-18 నాటికి మొత్తం 48 గనులుండగా వీటిలో 29 భూగర్భ గనులు, 19 ఓపెన్ కాస్టు గనులున్నాయి. సింగరేణికున్న మరో ప్రత్యేకత ఏమిటంటే దేశంలో వివిధ అత్యాధునిక టెక్నాలజీలను తొలిసారిగా అమలు జరిపిన కంపెనీగా దీనికి పేరుంది. అంటే మారుతున్న అవసరాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు తనను తాను ఆధునీకరించుకొంటూ ముందుకు పోతోందన్నమాట. 1948లోనే జాయ్ లోడర్, షటిల్ కార్లను ప్రవేశపెట్టి యాంత్రీకరణకు శ్రీకారం చుట్టింది. ప్రస్తుతం ఓ.సి. గనుల్లో వివిధ రకాల ఆధునిక టెక్నాలజీలతో బొగ్గు ఉత్పత్తి చేస్తోంది. షవల్ డంపర్ కాంబినేషన్‌తో ఎక్కువ గనుల్లో ఉత్పత్తి సాగుతోంది. అలాగే ఇన్‌పిట్ క్రషర్ అండ్ కన్వేయర్ విధానం, డ్రాగ్‌లైన్ ఎక్విప్‌మెంట్‌తో ఓ.బి. తొలగింపు విధానం, సర్ఫేస్ మైనర్ ద్వారా కాలుష్యరహిత బొగ్గు ఉత్పతి విధానం, హైవాల్ మైనింగ్ విధానం వంటివి అమలు జరుపుతున్నారు.

→

## రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవతో మారిన సింగరేణి దశ దిశ :

తెలంగాణా రాకపూర్వం రెండుసార్లు దివాళా దిశకు చేరి, సింగరేణీయుల సమిష్టి కృషి ఫలితంగా లాభాల ఒడ్డుకు చేరిన సింగరేణి సంస్థ, తెలంగాణా రాష్ట్రం ఆవిర్భావించాక, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుగారి చొరవ, దిశా నిర్దేశంతో అనూహ్య ప్రగతిని సాధిస్తూ ముందుకు పోతోంది. 2014లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ కె.చంద్రశేఖర్‌రావు గారు తెలంగాణా ప్రాంత ఐ.ఎ.ఎస్. అధికారి సింగరేణి సంస్థకు చైర్మన్‌గా ఉంటే బాగుంటుందని భావించి, శ్రీ ఎన్.శ్రీధర్ ఐ.ఎ.ఎస్.ను సి&ఎం.డి గా నియమించారు. బాధ్యతలు స్వీకరించిన శ్రీ ఎన్.శ్రీధర్ సింగరేణిని ప్రగతి పథంలో దూకుడుగా నడిపిస్తూ ఉన్నత శిఖరాలకు చేర్చి, జాతీయ స్థాయిలో నెంబర్-1 కంపెనీగా నిలపడంలో సఫలీకృతమయ్యారు.

సింగరేణి కార్మికులపై తనకు గల ప్రత్యేక అభిమానంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు అనేకానేక వరాలు కురిపించారు. వాటిని సింగరేణి తక్షణమే అమలు చేయదంతో కార్మికుల్లో ఉత్సాహం రెట్టింపయింది. లాభాల బోనస్ వంటివి గతంలో కార్మికులు ధర్నాలు, సమ్మెలు చేస్తేనే లభించేవి. కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఇటువంటివి ఏమి అవసరం లేకుండానే గతం కన్న ఎక్కువ శాతం లాభాల బోనస్ ప్రకటించారు. 2013-14లో 18 శాతం ఉన్న లాభాల బోనస్, 2014-15లో 21 శాతానికి, 2015-16లో 23 శాతానికి, 2016-17లో 25 శాతానికి, 2017-18లో 27 శాతానికి పెంచి ఇచ్చారు. ఈ చర్యలు కార్మికులకు ఎంతో ఉత్సాహన్ని కల్గించాయి.



ఇవేకాక రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశంపై కొత్త గనుల ప్రారంభం, కారుణ్య నియామకాల ద్వారా వారసులకు ఉద్యోగాలు, స్వంత ఇంటి నిర్మాణం కోసం తీసుకున్న 10 లక్షల రూపాయల రుణంపై వడ్డీ చెల్లింపు, మృతి చెందిన కార్మికులకు ఇచ్చే మ్యాచింగ్ గ్రాంటు 10 రెట్లు పెంపు, కొత్త కార్టర్లు, క్యాంటీన్ల ఆధునీకరణ, వంటి పనులు అనేకం చేపట్టడం జరిగింది.












ఇక భూగర్భ గనుల్లో పాత కాలంనాటి కష్టతరమైన, ప్రమాదావకాశాలు ఎక్కువగా గల తట్టా చమ్మస్ విధానాన్ని క్రమంగా తొలగించి, దీని స్థానంలో కంపెనీ సైడ్ డిస్చార్జ్ లోడర్ (ఎస్.డి.ఎల్.), లోడ్ హాల్ డంపర్ (ఎల్.హెచ్.డి.)లను ప్రవేశపెట్టి, ఉత్పత్తిని పెంచడమే కాక, ఫేస్‌లో జరిగే ప్రమాదాలను దాదాపు పూర్తిగా తగ్గించగలిగింది. అలాగే అధికోత్పత్తి సాధించే కంటిన్యూయస్ మైనర్ యంత్రాలను, బ్లాస్టింగ్ గాలరీ బొగ్గు ఉత్పత్తి విధానాన్ని అమలు చేసింది. మరీ ముఖ్యంగా సంపూర్ణ రక్షణతో అధికోత్పత్తి సాధించే లాంగ్‌వాల్ విధానాన్ని అమలు జరుపుతోంది. దీనిలో భాగంగా దేశంలోనే అతిపెద్ద లాంగ్ వాల్ మైనింగ్ యంత్ర విభాగాన్ని రామగుండం-3 ఏరియా పరిధిలోని అడ్రియాల గనిలో ఏర్పాటు చేసింది. ఈ విధంగా బహువిధ టెక్నాలజీలతో సింగరేణి సంస్థ ఏటా 640 లక్షల టన్నులకు పైగా బొగ్గు ఉత్పత్తి చేస్తోంది.

## మన బొగ్గు ఎవరెవరికి, ఎంతెంత ?




సింగరేణి సంస్థ తాను ఉత్పత్తి చేసే బొగ్గులో అధిక భాగం థర్మల్ విద్యుత్ కేంద్రాలకు సరఫరా చేస్తోంది. ఒక లెక్క ప్రకారం ప్రతీ 600 గ్రాముల బొగ్గుతో 1 యూనిట్ విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది. సింగరేణి సంస్థ అనేక థర్మల్ విద్యుత్ కేంద్రాలకు అందించే 652 లక్షల టన్నుల బొగ్గుతో ఎన్ని కోట్ల యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుందో ఊహించుకోవచ్చు. ఆ విద్యుత్తు దక్షిణ భారతదేశంలోని రాష్ట్రాల అభివృద్ధిలో ఎంతో కీలకపాత్ర పోషిస్తుందనడంలో ఎటువంటి సందేహంలేదు. 2017-18లో జరిగిన 646 లక్షల టన్నుల బొగ్గు రవాణాలో విద్యుత్తు సంస్థలకే 533 లక్షల టన్నులు అనగా 82 శాతం సరఫరా అయింది. కాప్టివ్ విద్యుత్ కేంద్రాలకు 28.8 లక్షల టన్నులు, సిమెంట్‌కు 25.2 లక్షల టన్నులు, స్టీలు తదితర పరిశ్రమలకు 58 లక్షల టన్నులు సరఫరా అయింది. ఈ విధంగా సింగరేణి బొగ్గు ఈ ప్రాంతంలోని 2000 పరిశ్రమలకు ప్రధాన ఆధారంగా ఉంటూ అభివృద్ధిలో ప్రధాన భూమిక నిర్వహిస్తోందని చెప్పొచ్చు.

# కార్మిక సంక్షేమానికి పెద్ద పీట



ముఖ్యమంత్రి ఆదేశానుసారం సి&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్ ఐ.ఎ.ఎస్. ప్రత్యేక శ్రద్ధతో సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల్లో "మీ కోసం – మీ ఆరోగ్యం కోసం" అనే కార్యక్రమం ద్వారా హైద్రాబాద్‌కు చెందిన ప్రధాన ఆసుపత్రుల నుండి సూపర్ స్పెషాలిటీ వైద్య బృందాలను రప్పించి కార్మికులు వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు, సేవలను అందింపచేశారు. కాలనీల సమస్యల పరిష్కారానికి "మీ కోసం – మీ చెంతకు" కార్యక్రమం, నిరుద్యోగ యువతకు ఉపాధి ఉద్యోగావకాశాలు కల్పించడానికి "సింగరేణి ఆణిముత్యాలు" మెగా జాబ్‌మేళా, కార్మికుల ఆరోగ్య పరిరక్షణ ఉద్దేశంతో అన్ని ఏరియాల్లో యోగా సెంటర్ల ఏర్పాటు, పెద్ద ఎత్తున అంతర్జాతీయ యోగా దినోత్సవాల నిర్వహణ వంటివి చేపట్టారు. వీటికి విశేష స్పందన లభించింది. అంతేకాదు కోట్లాది రూపాయాలతో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. గనుల్లోకి కార్మికులు నడిచివెళ్లి వచ్చే భారాన్ని తగ్గించడానికి అన్ని గనుల్లో మ్యాన్‌రైడింగ్ సిస్టంలను ఏర్పాటు చేయడం జరిగింది. పాతకాలం నాటి బాత్‌రూంల స్థానంలో ఆధునిక బాత్‌రూంలు, పిట్‌మీద రెస్టు షెల్టర్లు, లాకర్ల ఏర్పాటు జరుగుతోంది. అన్ని ఆసుపత్రులను ఆధునీకరించి, ఆధునిక వైద్య పరికరాలు సమకూర్చడంతో పాటు వార్డులన్నింటినీ ఎ.సి. వార్డులుగా మార్చడం జరిగింది. అన్ని ఏరియాల్లో అందమైన పార్కుల నిర్మాణం, స్విమ్మింగు పూల్స్, జిమ్స్, యోగా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. నిరుద్యోగ యువతకు సింగరేణి సేవా సమితి ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశ శిక్షణలు అనేకం ఇప్పించడం జరుగుతోంది. ఏరియాల్లో ఇచ్చే శిక్షణలతో పాటు హైద్రాబాద్‌లో ఆర్.టి.సి. డ్రైవింగ్ సెంటర్లో హెవీ మోటార్ వెహికిల్ డ్రైవింగ్ శిక్షణ, జి.ఎం.ఆర్. కంపెనీలో సోలార్ ప్యానల్ టెక్నీషియన్ ట్రైనింగ్, ఎస్.సి. కార్పోరేషన్ ద్వారా ఇచ్చే వివిధ రకాల శిక్షణలు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. వీటి వలన అనేకమంది యువకులు, యువతులు శిక్షణ పూర్తి చేసుకొని ఉపాధి పొందుతున్నారు. మహిళలు స్వయం ఉపాధి యూనిట్లు ప్రారంభించుకొని లబ్ధి పొందుతున్నారు.

**కొత్త ఉద్యోగాలు :** ఇదిలా ఉంటే యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న ముఖ్యమంత్రి ఆదేశంపై సింగరేణిలో గల వివిధ రకాల ఖాళీలను గుర్తించి వీటి భర్తీకి డైరెక్టు రిక్రూట్‌మెంటును కేవలం ప్రతిభ ఆధారిత రాత పరీక్ష ద్వారా చేపట్టడం జరిగింది. అలాగే ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న డిపెండెంట్ ఉద్యోగ నియామకాలు అత్యంత వేగంగా పూర్తి చేయడం జరిగింది. దీంతో సుమారు మొత్తం 7,500 మంది యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడం జరిగింది. ఈ విధంగా రాష్ట్ర ఆవిర్భావం తర్వాత మొట్ట మొదటి సారిగా ఉద్యోగావకాశాలు కల్పించిన సంస్థగా సింగరేణి గుర్తింపు పొందింది. దాదాపు 2 దశాబ్దాల తర్వాత యువ ఉద్యోగులు సింగరేణిలో చేరడంతో గనుల్లో కొత్త ఉత్సాహం కన్పిస్తోంది.

# నిరంతర పర్యవేక్షణతో పని విధానంలో పెను మార్పులు : ఉత్పత్తిలో ఘనమైన రికార్డులు

తెలంగాణా ఆవిర్భావం తర్వాత తన చరిత్రలో ఎన్నడూ సాధించని అద్భుతమైన ప్రగతిని, వృద్ధినీ సాధించింది కంపెనీ. యువకులు, ఉత్సాహవంతులు, పట్టుదల, దిశా నిర్దేశ సామర్థ్యం, కార్యదక్షత గల సింగరేణి సి&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్ ఐ.ఎ.ఎస్. సింగరేణీయులందరినీ మల్టీ డిపార్ట్‌మెంటల్ టీం సమావేశాల ద్వారా చైతన్య పరిచి లక్ష్యాల సాధనకు కార్యోన్ముఖుల్ని చేశారు. గతంలో ఏడాదికి ఒకటి రెండు సార్లు జరిగే జనరల్ మేనేజర్ల సమావేశాలను నెలకొకసారి నిర్వహించి, ఏరియాల్లో ఉత్పత్తి పెంపుదలకు అవిశ్రాంతం కృషి చేస్తున్నారు. ఏరియాల్లో యంత్రాలు, ఉద్యోగుల కొరత, ఆర్థిక అవసరాలు, తదితర అన్ని సమస్యలను వెంటవెంటనే పరిష్కరిస్తూ ఉత్పత్తి ప్రక్రియ సజావుగా సాగేలా చూస్తున్నారు.

కోట్లాది రూపాయలతో కొత్త యంత్రాలను కొనుగోలు చేసి ఏరియాలకు పంపించడం, కార్మికులను ప్రోత్సాహకంగా ఉంచేందుకు మంచి ఇన్‌సెంటివ్ పథకాలు అమలు జరపడం వంటివి చేపట్టారు. నెలనెలా ఉత్పత్తి ప్రగతిని సమీక్షిస్తూ, ప్రతీ ఏరియా, ప్రతీ గని లక్ష్యాలు సాధించేలా గట్టి చర్యలు తీసుకుంటున్నారు. నిరంతర పర్యవేక్షణలో సంస్థ డైరెక్టర్లు, ప్రతీ అధికారి, కార్మికుడు ఉద్యోగి తనవంతు బాధ్యతలను సమర్థంగా పోషిస్తున్నారు. భారీ యంత్రాల వినియోగం బాగా పెంచగలిగారు. ఫలితంగా ప్రతీ ఏడాది ఉత్పత్తి లక్ష్యాలు సాధించడమే కాక, చరిత్రలోనే అత్యధిక స్థాయి రికార్డులు నమోదవుతు వస్తున్నాయి. దీనికి కార్మిక సంఘాల సహకారం కూడా ఎంతో ఉంది.






దేశంలోని ఏ బొగ్గు పరిశ్రమలోనూ చేపట్టని విధంగా సింగరేణి సంస్థ థర్మల్ విద్యుత్ ఉత్పాదనకు పూనుకుంది. రాష్ట్ర విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని, తాను స్వంతగా మంచిర్యాల జిల్లా జైపూర్ వద్ద 1200 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రం ఏర్పాటు చేసింది. 2016 ఆగస్టు నుండి విద్యుత్ ఉత్పాదన ప్రారంభించింది. ఈ క్రమంలో అత్యధిక శాతం పి.ఎల్.ఎఫ్. సాధించి 2017-18లో జాతీయ స్థాయిలోనే 4వ స్థానాన్ని సాధించింది సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం. కొత్తగా ఏర్పడిన మన రాష్ట్రంలో పెరిగిన బొగ్గు అవసరాలను తీర్చడంతో పాటు, రాష్ట్ర విద్యుత్తు అవసరాలకు కూడా తన వంతు సహకారాన్ని అందించింది సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం. ఇప్పటి వరకూ అనగా డిసెంబర్ 2018 నాటికి దాదాపు 20 వేల మిలియను యూనిట్ల విద్యుత్తును రాష్ట్రావసరాలకు అందించింది. అంతేకాదు సింగరేణి ప్రాంతాల్లో 300 మెగావాట్ల సోలారు విద్యుత్ కేంద్రాల ఏర్పాటుకు కూడా పూనుకొంది సింగరేణి. మరో ఏడాదిలో తొలి దశగా 130 మెగావాట్ల సోలార్ విద్యుత్తు అందుబాటులోకి రానుంది.



# తెలంగాణా రాష్ట్రంలో సింగరేణి అనూహ్య, అత్యద్భుత ప్రగతి

తెలంగాణా రాక పూర్వం 5 ఏళ్ల కాలంలో అనగా 2009-2014 మధ్య కాలంలో బొగ్గు రవాణాలో కేవలం 90 లక్షల టన్నుల వృద్ధిని సాధించిన మన సంస్థ, తెలంగాణా ఆవిర్భావం తర్వాత గడచిన ఐదేళ్లలో 200 లక్షల టన్నుల వృద్ధిని సాధించింది. అంటే 122 శాతం వృద్ధి అన్నమాట. ఓవర్ బర్డెన్ తొలగింపులో తెలంగాణా రాకపూర్వం 5 ఏళ్లలో కేవలం 70 మిలియను క్యూబిక్ మీటర్ల వృద్ధిని మాత్రమే సాధించిన మన కంపెనీ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత గడచిన ఐదేళ్లలో 250 మిలియను క్యూబిక్ మీటర్ల వృద్ధిని నమోదుచేసింది. అంటే 257 శాతం వృద్ధిని సాధించామన్నమాట. ఇక అమ్మకాలు కూడా మన తెలంగాణా రాష్ట్రంలో అద్భుతంగా పెరిగాయి. తెలంగాణా రాకముందు ఐదేళ్ల అమ్మకాలలో 5,600 కోట్ల వృద్ధిని నమోదు చేసిన మన కంపెనీ, తెలంగాణా రాష్ట్రావిర్భావం తర్వాత ఐదేళ్లలో (2014-19) 13,000 కోట్ల రూపాయల వృద్ధిని సాధించడం గమనార్హం. ఇది 132 శాతం వృద్ధిగా నమోదైంది. అలాగే టాక్సులు చెల్లించిన తర్వాత నికరలాభం కూడా భారీగా పెరిగింది. తెలంగాణా రాకపూర్వం ఐదేళ్లలో నిఖర లాభాల్లో 290 కోట్ల రూపాయల వృద్ధిని నమోదు చేసిన మనం తెలంగాణా రాష్ట్రంలో ఏటేటా పెరిగిన లాభాలతో గడచిన ఐదేళ్ల కాలంలో 1,200 కోట్ల రూపాయల వృద్ధిని (314 శాతం) సాధించాం.

**సమీప గ్రామాలకు చేయూత :** సింగరేణి సంస్థ తన ఎదుగుదలతో పాటు సమీప గ్రామాల అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు కూడా సహకరిస్తోంది. సి.ఎస్.ఆర్. (కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి ) కింద గత ఏడాది 34.34 కోట్ల రూపాయలు కేటాయించిన కంపెనీ ఈ ఏడాది 40 కోట్ల రూపాయలతో పలు కార్యక్రమాలు చేపడుతోంది. అలాగే "డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్" కింద ఇప్పటి వరకూ దాదాపు 1500 కోట్ల రూపాయలను సింగరేణి విస్తరించిన జిల్లాలకు కేటాయించింది. వాటితో ప్రభుత్వ శాఖల వారు అనేక అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనకు సహకరిస్తూ ఆర్మీ, పోలీసు రిక్రూట్‌మెంటు ర్యాలీలలో ఎంపికకు వందలాది మంది నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణలు ఇస్తోంది. ఇప్పటి వరకూ ఈ విధంగా సుమారు 1,400 మంది ఆర్మీలోనూ, సుమారు 500 మంది వివిధ పోలీసు విభాగాల్లోనూ ఉద్యోగాలు పొందారు.

**పర్యావరణ హిత చర్యలు :** సింగరేణి సంస్థ పర్యావరణహితంగా మైనింగ్ జరుపుతూ ప్రశంసలందుకొంటోంది. పర్యావరాణహిత చర్యల్లో భాగంగా ఓవర్ బర్డెను నుండి ఇసుకను తీసే యూనిట్లను శ్రీరాంపూర్, భూపాలపల్లితో పాటు మరికొన్ని చోట్ల ఏర్పాటు చేస్తోంది. గనుల్లో శాండ్ స్టోయింగుకు ఇకపై నదుల నుండి తెచ్చే ఇసుకను తగ్గించి ఈ ఇసుకను వాడనున్నారు. అలాగే సివిల్ పనులకు కూడా ఈ ఇసుకను వాడే అవకాశం ఉంది. క్లీన్‌కోల్ సరఫరా కోసం కోల్ వాషరీలను కూడా కొన్ని చోట్ల ఏర్పాటు చేసింది. తెలంగాణాకు హరితహారం కింద వరుసగా మూడేళ్లు ఏటా కోటి మొక్కలను నాటింది. నిబంధనల ప్రకారం ఓ.సి. గనుల దంపుల మీద వృక్షాలను పెంచడంతో పాటు, స్వంతగా కాలనీల్లో, రహదారుల వెంట కూడా పచ్చదనం పెంపుకు కోట్లాది మొక్కలు నాటి వాటిని వనాలుగా పెంచుతోంది కంపెనీ. ఇప్పటి వరకూ దాదాపు 11,000 హెక్టార్లలో 4 కోట్ల 85 లక్షల మొక్కలను నాటడం జరిగింది. సింగరేణి సంస్థ ఉత్పత్తిలో, సంక్షేమంలో, పర్యావరణహిత చర్యలో చేపడుతున్న కృషిని గుర్తించిన ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు ఈ నాలుగేళ్లలో అనేక ప్రతిష్టాత్మక జాతీయ, అంతర్జాతీయ స్థాయి అవార్డులను ప్రకటించాయి.

ఆసియా పసిఫిక్ ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ అవార్డు, అవుట్ స్టాండింగ్ గ్లోబల్ లీడర్‌షిప్ అవార్డు, ఎక్సలెన్స్ ఇన్‌కాస్ట్ మేనేజ్‌మెంట్ అవార్డు, బెస్ట్ సేవా అవార్డు, బెస్ట్ మేనేజ్‌మెంట్ అవార్డు, ఏసియాన్ మోస్ట్ ట్రస్టెడ్ కంపెనీ అవార్డు, ఎక్సలెన్స్ ఇన్ పర్ఫార్మెన్స్ అవార్డు, అత్యధిక జి.ఎస్.టి. పేఈ అవార్డు, పర్యావరాణ చర్యలకు గుర్తింపుగా ఇనోవేటివ్ గోల్డెన్ పీకాక్ అవార్డులు లభించాయి.

13 దశాబ్దాల చరిత్రగల సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ తన స్వంత రాష్ట్రమైన తెలంగాణాను బంగారు తెలంగాణాగా రూపుదిద్దడానికి తన వంతు బాధ్యతగా తగినంత బొగ్గు, తగినంత విద్యుత్తును అందిస్తూ సహకరిస్తోంది. రాష్ట్రంలోనే కాక ఇతర రాష్ట్రాలలో కూడా వ్యాపార విస్తరణతో పైకెదుగుతూ, దేశంలోని పరిశ్రమలన్నింటికే ఆదర్శప్రాయంగా నిలుస్తూ తెలంగాణా కీర్తిని ప్రపంచ వ్యాప్తి చేస్తూ ముందుకు పోతుందని ఆశిద్దాం. •

# సింగరేణి అనుబంధ పరిశ్రమలకు చేయూత : రూ॥ 44 కోట్ల పనుల అప్పగింత





సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సహకారంతో నిరుద్యోగ యువకులు ప్రారంభించిన 14 అనుబంధ వస్తువుల తయారీ యూనిట్లకు భారీ వర్కు ఆర్డర్లను కేటాయించి ప్రోత్సహిస్తోంది సింగరేణి సంస్థ. తెలంగాణా ఆవిర్భావం తర్వాత, ఛైర్మన్&ఎం.డి.గా అధికార బాధ్యతలు స్వీకరించిన శ్రీ ఎన్.శ్రీధర్ తెలంగాణా యువతకు పూర్తి ప్రోత్సాహం అందించాలని నిర్ణయించి, ఇందుకు అనుగుణంగా పర్చేజి టెండర్లలో నిబంధనలు సవరింపజేశారు. దీనివల్ల గతంలో సింగరేణికి కావాల్సిన అనుబంధ వస్తువుల సప్లైలో 30 శాతం మాత్రమే ఉన్న ఈ అవకాశం, ఇప్పుడు 50 శాతానికి పెరిగింది. దీంతో ఈ ఏడాది 44 కోట్ల రూపాయల విలువైన వర్కు ఆర్డర్లను యాన్సిలరీ యూనిట్ల వారు పొందగలిగారు. సింగరేణి అందిస్తున్న సహకారంపై ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు తమ సంతోషం ప్రకటిస్తున్నారు.

**అనుబంధ పరిశ్రమల స్థాపన :** సింగరేణి సంస్థ కార్మికుల పిల్లలు, సమీప ప్రాంతాల నిరుద్యోగులు, భూములు కోల్పోయిన బాధిత కుటుంబాలలోని యువతకు ఉపాధి అవకాశాలు కల్గించడానికి అనేక రకాల ఉచిత ఉపాధి అవకాశ శిక్షణలు ఇవ్వడంతో పాటు చిన్న తరహా పరిశ్రమలు కూడా స్థాపింపజేయాలని నిర్ణయించింది. సింగరేణికి కావాల్సిన సుమారు 32 రకాల వస్తువులు, మెటీరియల్ తయారు చేయడానికి ఆసక్తి గల యువ నిరుద్యోగులను గుర్తించి వీరిలో 14 మందిని ఎంపిక చేసింది. పరిశ్రమలు పెట్టుకొనే ఆర్థిక స్థోమత, వనరులు వారికి లేవు కనుక బ్యాంకుల ద్వారా ఋణాలను ఇప్పించింది. మందమర్రి ఏరియాలో వినియోగంలోని పాత వర్కుషాపు కాంప్లెక్సు భవనాలను పరిశ్రమల స్థాపనకు కేటాయించింది. కరెంటు, నీరు కూడా అత్యల్ప నామమాత్రం ఫీజుతో అందిస్తోంది. దీనితో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు చిన్న అనుబంధ పరిశ్రమలు స్థాపించుకొని 5 ఏళ్ల క్రితమే ఉత్పత్తులు ప్రారంభించారు.

**ప్రధానంగా రూఫ్ బోల్ట్స్ తయారీ :** భూగర్భ గనుల్లో పైకప్పు కూలి పడకుండా రూఫ్‌ను ఇనుప రాడ్లతో బోల్టింగ్ చేసి గట్టిగా బిగిస్తారు. ఈ ప్రక్రియను రూఫ్ బోల్టింగ్ అంటారు. దీనిలో ఏటా వేలాది రూఫ్ బోల్ట్‌లు (చివరనట్టు, వాచరు ఉండే ఇనుపరాడ్డు) కంపెనీ కొనుగోలు చేస్తుంది. ఇప్పటి వరకూ వీటిని పశ్చిమ బెంగాల్, మహారాష్ట్రకు చెందిన కంపెనీలు సప్లై చేస్తుండేవి. వందలాది కిలో మీటర్ల దూరం నుండి తెచ్చి సప్లై చేయడం వలన వస్తువుల ధరకన్న రవాణా చార్జీలు కూడా అధికమై సప్లైదారులు అధికమొత్తంలో రేట్లను వేస్తుండేవారు. కాగా మన సింగరేణి ప్రోత్సాహిత, ఔత్సాహిక పారిశ్రామిక యువకులు వీటిని తయారుచేసి తక్కువ ధరకే కంపెనీకి అమ్ముతున్నారు. వీరి ఉత్పత్తి సామర్థ్యాన్ని పరిగణలోనికి తీసుకున్న కంపెనీ మొత్తం రూఫ్ బోల్టుల కొనుగోలులో 30 శాతం సింగరేణి అనుబంద పరిశ్రమల నుండే కొనుగోలు చేయాలని నిర్ణయించింది. తెలంగాణా బిడ్డలకు ఈ విషయంలో అధిక అవకాశం ఇవ్వాలన్న ఆలోచనతో సంస్థ సి&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీదర్ కొనుగోళ్ల టెండర్లలో ఈ అవకాశాన్ని 50 శాతం వరకు పెంచుతూ ఆదేశాలు జారీ చేశారు. దీంతో గతంలో రూ॥లక్షల్లో పొందిన ఆర్డర్లు ఇప్పుడు కోట్ల రూపాయల స్థాయికి చేరాయి.

**ఈ ఏడాది ఇచ్చిన ఆర్డర్లు 45 కోట్లు :** మందమర్రిలో యాన్సిలరీ యూనిట్‌లో గల 3 రూఫ్ బోల్టు యూనిట్లకు ఈ ఏడాది కంపెనీ 44 కోట్ల రూపాయల ఆర్డర్లను ఇచ్చింది. నీలిమ ఇండస్ట్రీస్, జీవన్ ఇండస్ట్రీస్, సాయిస్మా ఇండస్ట్రీస్ ఒక్కోదానికి 14.67 కోట్ల విలువైన ఆర్డర్లు జారీ చేసింది కంపెనీ. అలాగే సింగరేణిలోని వివిధ ఏరియాలలో క్వార్టర్లకు హౌజ్ వైరింగ్ జరపడానికి కోటి 20 లక్షల రూపాయల ఆర్డర్లను సతీష్ ఎలక్ట్రికల్స్, సాగర్ ఎలక్ట్రికల్స్‌కు ఇచ్చింది. ఈ విధంగా తమకు వచ్చిన ఆర్డర్లపై ఔత్సాహిక పారిశ్రామిక యువత సంతోషం ప్రకటిస్తున్నారు. తమతో పాటు మరో 200 మందికి పైగా ఉపాధి లభిస్తోందని వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.





మందమర్రి యాన్సిలరీ యూనిట్లలో జరుగుతున్న ఉత్పత్తులను పరిశీలిస్తున్న జి.ఎం. శ్రీ ఎం.రాఘవులు





## సింగరేణి ప్రాంత యువ పారిశ్రామిక వేత్తలకు సంపూర్ణ సహకారం : శ్రీ టి.నాగేశ్వర్‌రావు జి.ఎం. (మెటీరియల్ ప్రొక్యూర్‌మెంట్)



అనుబంధ పరిశ్రమల వారు తయారీ చేసే వస్తువులు ప్రమాణాలకు లోబడి మంచి నాణ్యత గలిగి ఉంటున్నాయనీ, ఇచ్చిన ఆర్డర్లను సకాలంలో పూర్తి చేయడానికి యువకులు కృషి చేస్తున్నారని జి.ఎం. (మెటీరియల్ ప్రొక్యూర్‌మెంట్) శ్రీ టి.నాగేశ్వరరావు తెలిపారు. యువ పారిశ్రామికులు ఇలాగే తమ ప్రతిభను చూపితే, సింగరేణితో పాటు దేశ వ్యాప్తంగా ఇతర పెద్ద కంపెనీలకు కూడా తమ వస్తువులు అమ్ముకొనే అవకాశం ఉందన్నారు. గతంలో 30 శాతం ఉన్న వస్తువుల కొనుగోళ్ల కోటాను ఇప్పుడు 50 శాతం చేశామనీ, దీనిని ఇంకా పెంచుతామన్నారు. గతంలో 32 రకాల వస్తువుల తయారీకే యువతకు అవకాశం కల్పించామనీ, దీనికి తోడు మరో 15 వస్తువులను కూడా చేర్చి ప్రస్తుతం 47 రకాల వస్తువుల తయారీలో యువతకు అవకాశం కల్పిస్తున్నామన్నారు. రానున్న కాలంలో మరో 25 రకాల వస్తువులను చేర్చి మొత్తం 72 రకాల వస్తువుల తయారికీ అవకాశం కల్పించనున్నామని తెలిపారు. సింగరేణి సంస్థ తన ఉత్పత్తిని రానున్న కాలంలో గణనీయంగా పెంచుకోనున్న నేపథ్యంలో ఇప్పటికన్నా ఎక్కువగా స్పేర్లు, వస్తువుల కొనుగోలు జరుగుతోందని మందమర్రితో పాటు మరో 3 ఏరియాల్లో యువత యాన్సిలరీ యూనిట్లు స్థాపించడానికి కంపెనీ సౌకర్యాలు సమకూరుస్తుందన్నారు. రామగుండం-1 ఏరియాలో ఫ్లైయాష్ ఇటుకల, రూఫ్ బోల్ట్ యూనిట్లు, పంపు రిపేర్లు, రోలర్ల తయారీ వంటి 11 యూనిట్లు, భూపాలపల్లిలో కూడా ఒక రూఫ్ బోల్ట్ యూనిట్, రోలర్ల తయారీ కేంద్రం, కొత్తగూడెంలో హౌజ్‌వైరింగ్, మెష్ తదితర యూనిట్ల తయారికీ రంగం సిద్ధమైందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.




"నా పేరు చిటుకూరు మల్లేష్, ఒకప్పుడు నిరుద్యోగులుగా ఉన్న మేము ఇప్పుడు పరిశ్రమలు స్థాపించుకోవడమే కాక మరో పదిమందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగడం ఎంతో ఆనందంగా ఉంది. నేను నీలిమ ఇండస్ట్రీస్ స్థాపించి రూఫ్‌బోల్ట్ తయారీ పరిశ్రమను నెలకొల్పాను. 2015లో మొత్తం మూడు రూఫ్ బోల్ట్ యాన్సిలరీ యూనిట్స్‌కు కలిపి రూ॥7 కోట్ల వర్క్ ఆర్డర్లను, తరువాత రూ॥6 కోట్ల వర్క్ ఆర్డర్‌ను, ఈ సంవత్సరం ఈ నెల చివరి వరకూ ఒక్కొక్క యూనిట్‌కు 14.67 కోట్ల రూపాయల వర్క్ ఆర్డర్లను కంపెనీ వారు ఇచ్చారు. సి&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్ గారి ఆదేశంతో జి.ఎం. ఎం.పి. శ్రీ టి.నాగేశ్వర్‌రావు గారు మా యువతను ప్రొత్సాహించాలన్న ఉద్దేశంతో పర్చేజ్ నిబంధనలలో మార్పులను చేసి ఇప్పుడు 50 శాతం ఆర్డర్లు ఇస్తు మా అభివృద్ధికి తోడ్పడుతున్నారు. ఇచ్చిన ఆర్డర్లను సకాలంలో పూర్తి చేసి మంచి పేరు తెచ్చుకుంటున్నాం. మాతో పాటు మరో 70 మందికి ఉపాధి కల్గుతోంది. ఇంత గొప్ప అవకాశాన్ని కల్పించిన కంపెనీకి మీమంతా రుణపడి ఉంటాం."



"నా పేరు సతీష్. మాది శ్రీరాంపూర్ ఏరియా. సతీష్ ఎంటర్ ప్రైజెస్ పేరుతో హౌజ్‌వైరింగ్‌ను నిర్వహిస్తున్నాను. ఇక్కడ సింగరేణి సంస్థ మాకు మౌళిక వసతులతో పాటు వర్క్ఠ అర్డర్‌లను ఇస్తోంది. ప్రతి యూనిట్‌కి ఇప్పటి వరకూ 2 కోట్ల వర్క్ ఆర్డర్‌లు ఇచ్చింది. నేను నాతో పాటు 30 మందికి పైగా ఉపాధి కల్పిస్తున్నాను. మా యూనిట్‌తో పాటు ఉన్న సాగర్ ఎలక్రికల్స్ యూనిట్ వారు కలిసి ప్రస్తుతం బెల్లంపల్లి, రామగుండం ఇంకా ఇతర ఏరియాలలో హౌజ్ వైరింగ్ జరుపుతున్నాము. నిరుద్యోగులైన మేము, కంపెనీ ఇచ్చిన అవకాశంతో మరికొంత మందికి ఉపాధి కల్పించడం సంతోషంగా ఉంది. కంపెనీకి మరియు సి&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్ గారికి కృతజ్ఞతలు."



మందమర్రి యాన్సిలరీ యూనిట్ల యువతతో జి.ఎం. శ్రీ ఎం.రాఘవులు

# 50 వేల టన్నుల సామర్థ్యంతో ఎస్.ఎం.ఇ. ప్లాంట్ల ఆధునీకరణ



**సింగరేణి సంస్థ తన ఓపెన్‌కాస్టు గనుల్లో ఓవర్‌బర్డెను తొలగింపు, బొగ్గు తవ్వకాల కోసం పేలుడు పదార్థాలను వినియోగిస్తుంటుంది. ఈ పేలుడు పదార్థాల తయారీకి రామగుండం, మణుగూరు ఏరియాల్లో రెండు పెద్ద ప్లాంటులను స్వంతగా నిర్వహిస్తోంది. ఈ ఏడాది వీటి సామర్థ్యాన్ని 15 వేల టన్నుల నుండి 50 వేల టన్నులకు పెంచిన కంపెనీ స్వయం సమృద్ధి దిశగా అడుగులు వేస్తోంది. ఈ చర్య ఓ.సి. గనుల్లో ఉత్పత్తి సజావుగా, లక్ష్యాల మేర సాగడానికి ఎంతో దోహదపడుతోంది. రామగుండం-3లో 30 వేల టన్నుల సామర్థ్యానికి పెంచి ఆధునీకరించిన ఎస్.ఎం.ఇ. ప్లాంటును ఇటీవలనె ప్రారంభించారు.**

సింగరేణి సంస్థలో ఓ.సి. గనుల్లో ఓవర్‌బర్డెన్ పొరలు తొలగించడానికి, ఆ తర్వాత బొగ్గు పొరల్లో గల బొగ్గును పెకిలించడానికి 'బ్లాస్టింగ్'ను నిర్వహిస్తుంటారు. బ్లాస్టింగు కోసం ఎస్.ఎం.ఎస్. (సైట్ మిక్స్‌డ్ స్లర్రీ) అనే పేలుడు పదార్థాన్ని వాడుతుంటారు. ఈ పేలుడు పదార్థాలను మొదట్లో మహారాష్ట్ర, తమిళనాడు తదితర రాష్ట్రాలకు ఎక్స్‌ప్లోజివ్ కంపెనీల నుండి సింగరేణి కొనుగోలు చేస్తుండేది. ఇండియన్ ఆయిల్ కంపెనీ వాళ్లు మణుగూరు, రామగుండం ప్రాంతాలల్లో తమ ఎస్.ఎం.ఇ. ప్లాంటులను నెలకొల్పి ఎక్స్‌ప్లోజివ్స్‌ను సరఫరా చేస్తుండేవారు. కానీ గతంలో ఈ కంపెనీల వారు పేలుడు పదార్థాలు సకాలంలో అందించకపోవడం వలన బ్లాస్టింగులు తగ్గి, ఓ.సి.గనుల్లో ఓవర్‌బర్డెను తొలగింపు, బొగ్గు ఉత్పత్తికి తీవ్ర ఆటంకాలు ఏర్పడిన సందర్భాలు ఉన్నాయి. అంతేకాదు సరైన క్వాలిటీ పదార్థాలు సరఫరా కాకపోవడం వల్ల కూడా ఉత్పత్తి తగ్గిన రోజులున్నాయి. ఈ నేపథ్యంలో కంపెనీ ఒక వినూత్న ఆలోచన చేసింది.

**రామగుండం, మణుగూరు ఎస్.ఎం.ఇ. ప్లాంటుల కొనుగోలు :** పేలుడు పదార్థాల గురించి పూర్తిగా బయటి వాళ్ల మీద ఆధారపడకుండా కనీసం 10 శాతం అయినా స్వంతగా తయారు చేసుకోవాలనీ, తద్వారా ఉత్పత్తికి ఆటంకాలు రాకుండా చూసుకోవాలని కంపెనీ భావించింది. ఇండియన్ ఆయిల్ కంపెనీ వారు మణుగూరు, రామగుండంలలో నిర్వహిస్తున్న ప్లాంటులను 2008లో కొనుగోలు చేసి స్వంతగా ఎస్.ఎం.ఎస్. (సైట్ మిక్స్‌డ్ స్లర్రీ)ని తయారు చేయడం ప్రారంభించింది. దీని వలన చాలా లాభాలు కన్పించడంతో ఈ ప్లాంటులను ఆధునీకరించాలనీ యోచించింది. సి&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్ ఆదేశంపై రామగుండం-3లోని ప్లాంటు సామర్థ్యాన్ని 10 వేల టన్నుల నుండి 30 వేల టన్నులకు, మణుగూరులోని ప్లాంటు సామర్థ్యాన్ని 5 వేల టన్నుల నుండి 20 వేల టన్నుల సామర్థ్యానికి పెంచుతూ ఎస్.ఎం.ఇ. ప్లాంటులుగా ఆధునీకరించింది.

కాగా సుమారు 27 కోట్లతో ఎస్.ఎం.ఇ. ప్లాంట్ (సైడ్ మిక్స్‌డ్ ఎమాల్సన్)గా ఆధునీకరించబడిన రామగుండం-3 ఏరియాలోని ఓసిపి-1 సమీపంలో గల ఎస్.ఎం.ఎస్. ప్లాంటును సెప్టెంబర్ 7వ తేదీన డి.జి.ఎం.ఎస్. శ్రీ ప్రశాంత కుమార్ సర్కార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్లు శ్రీ ఎస్.శంకర్, శ్రీ ఎస్.చంద్రశేఖర్, శ్రీ బి.భాస్కర్‌రావు, రీజియన్‌లోని ఏరియా జి.ఎం.లు ప్లాంటు ప్రాజెక్టు ఆఫీసర్ శ్రీ ఎస్.ఎన్.శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. దేశంలో ఏ ఇతర బొగ్గు కంపెనీలలో లేని విధంగా సింగరేణిలో ఇలాంటి ఎక్స్‌ప్లోజివ్ ప్లాంట్ నడిపించడం చాలా సంతోషమన్నారు. ఇక్కడ తయారుచేసే ఎక్స్‌ప్లోజివ్‌ను ప్రస్తుతం రామగుండం-3 ఏరియాలోని ఓసిపి-1, ఓసిపి-2, ఓసిపి-3, మేడిపల్లి ఓసిలలో ఉపయోగిస్తున్నారు. అలాగే రూ॥19 కోట్లతో ఆధునీకరించిన మణుగూరు ఎస్.ఎం.ఇ. ప్లాంటు ఏరియాలోని గనులకు ఎక్స్‌ప్లోజివ్స్‌ను సరఫరా చేస్తోంది.



**ఎంతో సౌలభ్యం :-** మనం స్వంతగా ఎస్.ఎం.ఇ. ప్లాంటులు నిర్వహించుకోవడం వలన పేలుడు పదార్థాలకు కొరత లేకుండా బ్లాస్టింగులను లక్ష్యాల మేర చేసుకోగలుగుతున్నాం. కనుక ప్రైవేటు కంపెనీల వారి రేట్లను కూడా దీని వలన అదుపు చేయగలుగుతున్నాం. గతంలో ప్రైవేటు కంపెనీల వారు సకాలంలో ఎస్.ఎం.ఎస్. సరఫరా చేయనందున మనం పడిన ఇబ్బందులను నివారించగలిగాం. రాబోయే కాలంలో మన ప్లాంట్లను ప్రస్తుత 50 వేల టన్నుల నుండి లక్ష టన్నుల సామర్థ్యానికి పెంచడానికి ప్రయత్నిస్తున్నాం.

– శ్రీ ఎస్.ఎన్.శివకుమార్, ప్రాజెక్ట్ ఆఫీసర్

# గనుల్లో కొత్త యంత్రాలు, సౌకర్యాలు - వార్తా చిత్రాలు



కొత్తగూడెం ఏరియా జె.వి.ఆర్. ఓ.సి. గనిలో కొత్త షవల్ మరియు క్రేన్‌లను ప్రారంభించిన ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ కె.వి.రమణమూర్తి.



మణుగూరు ఏరియాలో 3 షవల్స్, రెండు క్రేన్స్‌ను ప్రారంభించిన ఏరియా ఓ.సి.-2లో జి.ఎం. శ్రీ సి.హెచ్.నర్సింహారావు.



రామగుండం-2 ఏరియాలో ఆరు రకాల ఉపాధి అవకాశ వృత్తి శిక్షణ కోర్సులను ప్రారంభించిన ఏరియా జి.ఎం. శ్రీ డబ్ల్యు.విజయబాబు



రామగుండం-1లో సూపర్ మాల్‌గా తీర్చిదిద్దిన సూపర్ బజార్‌ను ప్రారంభించిన ఏరియా జి.ఎం. శ్రీ వి.విజయపాల్‌రెడ్డి.



ఇల్లెందులో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తున్న జి.ఎం. శ్రీ కె.లక్ష్మీనారాయణ.



భూపాలపల్లి ఏరియా సమీప గ్రామాల నిరుద్యోగ యువతులకు ఉచిత టైలరింగ్ కోర్సును ప్రారంభించిన ఏరియా జి.ఎం. శ్రీ కె.గురువయ్య.



రామగుండం-3 ఏరియాలోని ఓసిపి-1 లో షవల్ మరియు క్రేన్‌ను ప్రారంభించిన ఏరియా జి.ఎం. శ్రీ కె.సూర్యనారాయణ.



హైద్రాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్‌లో సింగరేణి సేవా సమితి స్టాల్‌ను సందర్శించిన సేవా అధ్యక్షురాలు (డైరెక్టర్ ఇ&ఎం. శ్రీ ఎస్.శంకర్ సతీమణి) శ్రీమతి పద్మజ శంకర్.

## సిరులవేణి మన సింగరేణి

శివుని శిరస్సుపై చంద్రవంక లా
తెలంగాణాకి మణిమకుటం మన సింగరేణి
నేల తల్లిని నమ్ముకున్న కృషీవలులు
సింగరేణి తల్లిని నమ్ముకున్న సింగరేణీయులు

పచ్చని పైరులు గోదావరి పరవళ్ళు
కర్షకుల ముఖంలో చిరునవ్వులు
నల్లని భూముల, సింగరేణి సోయగాలు
సింగరేణి శ్రామికుల - మోములో చిరనవ్వుల దివ్వెలు
శ్రమకి ప్రతిరూపాలు మన సింగరేణియులు
అప్పుల ఊబినుంచి లాభాల బాటలోకి కంపెనీని నడిపి
పట్టుదలకు మారుపేరైనారు మన సింగరేణీయులు
మీ కోసం-మీ చెంతకు, మీ కోసం- మీ ఆరోగ్యం కోసం,
యోగా, హరితహారం, స్వచ్ఛ సింగరేణి, రక్షణ -
పర్యావరణ పరిరక్షణ
ఎన్నో ఎన్నెన్నో అభివృద్ధి సంక్షేమ, పథకాలతో
ప్రగతి పథంలో దూసుకెళ్లే మన సింగరేణి
చీకట్లను చీలుస్తూ వెలుగులు వెదజల్లే మన జైపూర్ ప్లాంట్
సింగరేణికి కలికితురాయి మన నైనీ ప్లాంటు
చంటిపాపల కళ్లలో చిరునవ్వులు
సింగరేణీయుల నయనాలలో విద్యుత్ కాంతి తరంగాలు

- డా॥బి.వెంకటేశ్వరరావు, (డివై సి.ఎం.ఓ.),
మెయిన్ హాస్పిటల్, కొత్తగూడెం

## శతనమస్సులమ్మ శక్తి స్వరూపిణి

నల్ల బంగారమై నలుదిశలను సాగి
కార్మిక లోకాన్ని కాచినావు
కార్మిక పిల్లల్ని కనుపాపగానెంచి
విద్యనొసంగిన వేల్పునీవు

అమ్మలాకాపాడు ఆసుపత్రులనిచ్చి
ఆరోగ్య సూత్రమై అమరినావు
వాడవాడలయందు పరిశుభ్రతను పెంచి
పసిడి కలలదారి పరచినావు

విశ్వకీర్తి బడయ విద్యుత్తువైనావు
ఫ్యాక్టరీ గళమందు పలికినావు
శతనమస్సులమ్మ శక్తి స్వరూపిణి
సిరులొసంగుతల్లి సింగరేణి

- రాకుమార, టీచర్, సింగరేణి ఉన్నత పాఠశాల,
సెక్టార్-3, 8వ కాలనీ, గోదావరిఖని

## అమ్మను మించిన అమ్మ

తల్లికి నేను ఋణపడి ఉంటాను - నా సింగరేణి ...
జనని నీకు ప్రణామం నా సింగరేణి - నా సింగరేణి
॥తల్లికి॥

కొడుకు తీరుగా ప్రేమతో పిల్చి
కోరిక మీరగ కొలువును ఇచ్చి
ఆకలి దప్పులనన్నిటిని బాపి
ఆకసమంతటి బతుకును చూపి ...
అక్కున నన్ను చేర్చుకున్నదమ్మో - నా సింగరేణి
అమ్మను మించిన అమ్మ అయినాదో - నా సింగరేణి
॥తల్లికి॥

ఉండుటకిలుకల - తాగేటి నీళ్లు
పిల్లల చదువుకు - చక్కని బళ్ళు
మెండుగజీతం - పండుగ సెలవులు
దండిగ సదుపాయలను వొసగి ...
కటింగులేని కరెంటిచ్చినాదో - నా సింగరేణి
కంటి నిండుగా వెలుగు నింపినాదో - నా సింగరేణి
॥తల్లికి॥

రక్షణ పద్ధతులను పాటిస్తూ
పర్యవరణ పరిరక్షణచేస్తూ
మానవశక్తి, యంత్ర శక్తుల
సమాన సమతుల్యత పాటిస్తూ ...
బొగ్గు తీయుటలో అగ్రగామి అయ్యే - నా సింగరేణి
విద్యుత్ రంగమున కాలుమోపినాదో - నా సింగరేణి
॥తల్లికి॥

ఉత్పత్తీ ఉత్పాదకతలతో
ఉత్తమ యాజమాన్య పద్ధతులతో
ప్రతి ఒక్కరినీ కలుపుకుపోతూ
ప్రగతి పథమ్మున పయనంచేస్తూ
దిని దినమూ అభివృద్ధి చెందుతుంటే - నా సింగరేణి
దిగంతమ్ములకు వెలుగునింపుచుండే - నా సింగరేణి
॥తల్లికి॥

- బొమ్మరాత యల్లయ్య, సీనియర్ అసిస్టెంట్, పి.కె.ఓ.సి., మణుగూరు

సింగరేణీయుల సమాచారం పత్రికలో కేవలం జరిగిన వార్తలు మాత్రమే కాక సమగ్ర సమాచారం గల ప్రత్యేక వార్తలు కూడా ఇస్తున్నారు. ముఖ్యంగా మన సింగరేణిలో ఫ్లైయాష్ వినియోగం, సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం గురించి మీరు ఇచ్చిన సమాచారం ఎంతో బాగుంది. ఈ విధంగానే పత్రికను మరిన్ని మంచి వార్తలతో ప్రచురించగలరు. - నాజర్‌పాషా, మణుగూరు ఏరియా.

## అంకితం

సింగరేణి కార్మికా ... సిరులు త్రవ్వి నీవికా!
దిగిపోతున్నావని ... దిగులు చెంద బోకికా!
కష్టజీవి కార్మికా ... ప్రగతి వెలుగు దీపికా!

సింగరేణి బిడ్డవై ... పట్టినావు ప్రగతి బాటవై,
సింగరేణి సేవలకై ... అవతరిస్తివి పుడమిపై,
జగత్తుకే వెలుగునిచ్చే ... జన్మధన్యుడైనావు,
పరిశ్రమల ప్రాణమై ... సిరులను అందించినావు

గనులలోన పనిచేసి ... బొగ్గు సిరులు తీసినావు
వెలుగులెన్నో నింపినీవు ... ప్రగతి బాట చూపినావు,
శ్రమ జీవివి నీవన్నా ... శక్తికి ప్రతి రూపమన్నా,
సింగరేణి కార్మికా ... సిరి సంపద నీవిక,

ప్రగతి పథంలో పరిశ్రమలకు ... ప్రాణ వాయువు అయినావు!
60 ఏండ్ల ఆయస్సులో ... అలిసి సొలసి పోతివన్నా!
దుబారా చేయబోకు ... ప్రతి పైస పొదుపుచేయి
ఆరోగ్యం, ఆనందం ... అనుసరించి జీవించు

టర్మినల్ బెనిఫిట్స్ ... అదే నీ రక్షన్నా
అదమరచి వెచ్చించకు ... ఆదుకునే వారుండరు
డబ్బుంటె బంధువులు ... లేదంటే లేరేవరు
నీకోసం యోచించు... నిలకడగ జీవించు

సింగరేణి కార్మికా... సిరులు త్రవ్వి నీవికా!
దిగిపోతున్నావని ... దిగులు చెంద బోకికా!
కష్టజీవి కార్మికా... ప్రగతి వెలుగు దీపికా!

- బత్తుల నాగరాజ్, సీనియర్ ఇ.పి. ఆపరేటర్, రామగుండం-1

టి-న్యూస్‌లో ప్రసారం అవుతున్న సింగరేణి స్రవంతి కార్యక్రమం మాకు మాత్రమే కాక రాష్ట్రంలోని ఇతరులకు కూడా కంపెనీకి సంబంధించి మంచి సమాచారం అందిస్తూ అలరిస్తోంది. ఇటువంటి మంచి కార్యక్రమాన్ని కేవలం మన సంస్థ మాత్రమే అందించడం మాకెంతో ఆనందంగా ఉంది. ఈ కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా మా కుటుంబం అంతా చూస్తుంటాము. - రాజేష్, గోదావరిఖని.


T NEWS

మీరు చూస్తున్నారా ?

# సింగరేణి స్రవంతి

టి - న్యూస్ ఛానెల్ లో

**ప్రతీ ఆదివారం మధ్యాహ్నం 1.30 గం॥లకు**

సింగరేణి వ్యాప్తంగా 11 ఏరియాల్లో జరిగే వార్తలు, ఇంటర్వ్యూలు, సాంస్కృతిక కార్యక్రమాలు, మొదలైన విశేషాలు - **తప్పక చూడండి**

# సింగరేణి ఆవిర్భావ దినోత్సవాలలో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు




కార్పొరేట్ సెంట్రల్ ఫంక్షన్‌లో సాంస్కృక కార్యక్రమాలు



సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో



శ్రీరాంపూర్‌లో



కొత్తగూడెంలో



మణుగూరులో



బెల్లంపల్లిలో



రామగుండం-2లో



రామగుండం-1 లో



ఇల్లందులో



భూపాలపల్లిలో



రామగుండం-3లో



మందమర్రిలో



# ప్రగతి పథంలో సింగరేణి






హైద్రాబాద్ సింగరేణి భవన్‌లో డిసెంబర్ 27వ తేదీన జరిగిన 45వ త్రైపాక్షిక రక్షణ సమావేశంలో ప్రసంగిస్తున్న సి&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్ ఐ.ఎ.ఎస్., సభకు అధ్యక్షత వహించిన గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షులు శ్రీ బి.వెంకట్రావు, ముఖ్య అతిథిగా పాల్గొన్న డిప్యూటీ జనరల్ ఆఫ్ మైన్ సేఫ్టీ శ్రీ విద్యాపతి. సమావేశంలో పాల్గొన్న డి.జి.ఎం.ఎస్. అధికారులు, సింగరేణి డైరెక్టర్లు, అధికారులు, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు.




శ్రీరాంపూర్‌లో డిసెంబర్ 19వ తేదీన జరిగిన 51వ వార్షిక రక్షణ వారోత్సవాల బహుమతి ప్రధానోత్సవ వేడుకలో ఉత్తమ గనులకు బహుమతులు అందజేస్తున్న సంస్థ డైరెక్టర్లు, డి.జి.ఎం.ఎస్. అధికారులు.




హైద్రాబాద్ ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేసిన సింగరేణి సేవా సమితి స్వయం ఉపాధి యూనిట్ల ఉత్పత్తుల విక్రయ కేంద్రాన్ని జనవరి 4వ తేదీన ప్రారంభిస్తున్న సంస్థ డైరెక్టర్ (ఇ&ఎం) శ్రీ ఎస్.శంకర్, ఎగ్జిబిషన్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు




మూడు ప్రధానాంశాలపై డైరెక్టర్ పా శ్రీ ఎస్.చంద్రశేఖర్‌తో ఒప్పందం సందర్భంగా గుర్తింపు సంఘం అధ్యక్షులు శ్రీ బి.వెంకట్రావు, జనరల్ సెక్రటరీ శ్రీ మిరియాల రాజిరెడ్డి మరియు నాయకులు, అధికారులు



మణుగూరు ఓపెన్ కాస్ట్ గనిని సందర్శించి సూచనలిస్తున్న డైరెక్టర్ పి&పి శ్రీ బి.భాస్కర్‌రావు, చిత్రంలో మణుగూరు ఏరియా జి.ఎం. శ్రీ సి.హెచ్.నర్సింహారావు, అధికారులు



కొత్తగూడెం ఎం.వి.టి.సి.లో వర్కింగ్ మోడల్స్‌తో ఉద్యోగులకు ఇస్తున్న శిక్షణను పరిశీలించిన డైరెక్టర్ ఫైనాన్స్ శ్రీ ఎన్.బలరాం ఐ.ఆర్.ఎస్.



మణుగూరు సి.హెచ్.పి.లో రైల్వే లోడింగ్‌ను పరిశీలించి సూచనలిస్తున్న ఇ.డి. కోల్‌మూమెంట్ శ్రీ జె.ఆల్విన్, జి.ఎం. మార్కెటింగ్ శ్రీ ఆంథోనిరాజా, మణుగూరు జి.ఎం. శ్రీ సి.హెచ్.నర్సింహారావు

Printed & Published by : ANTHONY RAJA, CPRO, GM (Co-ordination) on behalf of The Singareni Collieries Company Ltd., Singareni Bhavan, PB No. 18, Red Hills, Hyderabad - 500 004. Telangana State. Ph: 040–23142151